

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 25, అక్టోబర్ 2026 16 పేజీలు

బండలింగాపూర్‌లో
ఆర్మీ సైనికుడిపై దాడి..

14 మంది అరెస్ట్.. 14 సెల్‌ఫోన్లు, 7 ద్విచక్ర వాహనాలు, స్టీల్ చేతి కడియం స్వాధీనం.. సర్కిల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



3లో

దైవదర్శనం...
విషాదాంతం.. !

లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు .. అక్కడికక్కడే ఇద్దరు యువకుల దుర్మరణం

జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త: విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని సంతోషంగా తిరుగు ప్రయాణమైన ఆ యువకులను రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. ముందు వెళ్తున్న లారీని వారు ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన శనివారం తెల్లవారుజామున హుజురాబాద్ మండలం రంగాపూర్ శివారులోని 563వ నంబర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.



3లో

జనగామలో బోరు
కుంగుబాటు కలకలం

గని ప్రభావంపై గ్రామస్థుల ఆందోళన

స్టవింగ్ లోపంపై ప్రాథమిక అంచనా

నిపుణులతో పరిశీలనకు అధికారుల నిర్ణయం

ప్రభావిత ప్రాంతంగా గుర్తించాలని డిమాండ్



2లో



గోదావరిఖని,ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని జనగామ గ్రామంలో చేతిపంపు బోరు కుంగిన ఘటన స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. ఆరో డివిజన్‌లోని యాదవనగర్‌లో శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామం కింద సింగరేణి బొగ్గు గని ఉండటంతో భూమి కుంగుబాటుకు గల కారణాలపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శనివారం మేయర్ మహంకాళి స్వామి, సింగరేణి ఆర్జీ1 జీఎం డి.లలిత్ కుమార్, సంబంధిత అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పగలు కోతుల హాల్ చల్..
రాత్రి కుక్కల





గోల..

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజలకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పగటిపూట కోతుల బెడద.. రాత్రివేళ వీధి కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి బయటకు రావాలన్నా, పిల్లలను ఒంటరిగా పంపాలన్నా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం ఏదో ఒక రూపంలో ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

భయాందోళనలో ప్రజలు ఇళ్లలోకి చొరబడుతున్న కోతులు.. వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పట్టించుకోని అధికారులు..

జనగామలో బోరు

కుంగుబాటు కలకలం

గని ప్రభావంపై గ్రామస్థుల ఆందోళన
స్టవింగ్ లోపంపై ప్రాథమిక అంచనా
నిపుణులతో పరిశీలనకు అధికారుల నిర్ణయం
గ్రామాన్ని ప్రభావిత ప్రాంతంగా గుర్తించాలని డిమాండ్

గోదావరిఖని,ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని జనగామ గ్రామంలో చేతిపంపు బోరు కుంగిన ఘటన స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. ఆరో డివిజన్‌లోని యాదవనగర్‌లో శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామం కింద సింగరేణి బొగ్గు గని ఉండటంతో భూమి కుంగుబాటుకు గల కారణాలపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శనివారం మేయర్ మహంకాళి స్వామి, సింగరేణి ఆర్జీ1 జీఎం డి.లలిత్ కుమార్, సంబంధిత అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

గని ప్రభావంపై ఆందోళన

బోరు కుంగిన ఘటనతో శుక్రవారం రాత్రి భయాందోళనకు గురైనట్లు స్థానికులు తెలిపారు. గ్రామంలో గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, ఇటీవల అనివాష్ ఇంటి వద్ద బోరు వేసే సమయంలో రెండు మోటార్లు భూమిలోకి వెళ్లిపోయాయని పేర్కొన్నారు. తాజా ఘటనలో బోరు మరింత లోతుకు కుంగుతూ, లోపల సుమారు రెండు మీటర్ల మేర బిలం ఏర్పడిందని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గడం, ఇళ్లకు బీటలు రావడం వంటి సమస్యలతో ఇళ్ల భద్రతపై ఆందోళన చెందుతున్నామని చెప్పారు. అయితే, ఈ ఘటనకు గనుల తవ్వకాలే కారణమా అనేది అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.





స్టవింగ్ లోపంపై అంచనా

సింగరేణి ఒకటో గని గ్రామం కింద ఉండటంతో స్టవింగ్ లోపం వల్ల బోరు కుంగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేసినట్లు మేయర్ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సింగరేణి అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించినట్లు చెప్పారు. సాంకేతిక నిపుణులతో విచారణ జరిపి కారణాలను నిర్ధారించాలని, భూగర్భ, పర్యావరణ నిపుణులతో సర్వే చేయించి కుంగుబాటు ప్రాంతాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నిపుణుల బృందంతో పరిశీలన జరిపిస్తామని జీఎం లలిత్ కుమార్ గ్రామస్థులకు తెలిపారు.

పరిష్కారాలు చూపాలని డిమాండ్

గనుల తవ్వకాలతో గ్రామానికి ముప్పు ఏర్పడుతోందని స్థానికులు ఆరోపించారు. సింగరేణి నల్లాల ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో బోరు బావులు ఎండిపోయాయని పేర్కొన్నారు. భూమి కుంగి ఇళ్లు దెబ్బతింటే బాధ్యత ఎవరిదని కార్పొరేటర్ తోకల శ్యామణి రమేష్, జువ్వాడి విజయ్ రావు, గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. గ్రామ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జనగామను ప్రభావిత గ్రామంగా గుర్తించి ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని శ్యామణి రమేష్ డిమాండ్ చేశారు. భూమి కుంగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ఆర్వో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించాలని కోరారు.



ప్రజలకు సత్వర న్యాయమే పోలీసుల ప్రథమ కర్తవ్యం



ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల విశ్వాసం చూరగొనాలి
పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీపీ వార్షిక తనిఖీలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ప్రజలకు సత్వర న్యాయం, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పోలీసింగ్ వ్యవస్థ మరింత పటిష్టంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారులకు దిశానిర్దేశం చేశారు. శనివారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయన వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, స్టేషన్ నిర్వహణ, ఆధునిక పరిజ్ఞానం వినియోగంపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన కమిషనర్ గౌష్ ఆలంకు హుజురాబాద్ ఏసిపి మాధవి, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ పూలమొక్కలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాల నుంచి సీపీ గౌరవ వందనం స్వీకరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని పలు విభాగాలు, రికార్డు గది, లాకప్ తదితర ప్రాంతాలను సీపీ నిశితంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, క్షేత్రస్థాయిలో వారి పనితీరుపై సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేస్ ప్రాపర్టీ భద్రత విషయంలో కచ్చితమైన నిబంధనలు పాటించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



సీసీ కెమెరాలు, టెక్నాలజీ పై ప్రత్యేక దృష్టి...

నేరాల నియంత్రణ, ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని సీపీ గౌష్ ఆలం ఉద్ఘాటించారు. స్టేషన్ పరిధిలో ఉన్న నిఘా కెమెరాలన్నీ నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. డయల్ 100 కాల్స్ రాగానే తక్షణం స్పందించాలని, పెట్రోలింగ్ వాహనాలు, కమ్యూనికేషన్ పరికరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఎల్లవేళలా పోలీసు సేవలు అందుబాటులో ఉండేలా గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. అలాగే స్టేషన్ ఆవరణలో ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న పాత సామాగ్రిని తక్షణమే కమిషనరేట్‌కు తరలించి, స్టేషన్ ప్రాంగణాన్ని పచ్చదనంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు ఆశ్రయించి వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల లక్ష్యం కావాలని సీపీ అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ఫ్రెండ్లీ విధానంతో ప్రజల్లో పోలీసుల పట్ల మరింత నమ్మకం, బాధ్యత పెంపొందించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసిపి మాధవి, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, పలువురు ఎస్ఐలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పగలు కోతుల హాల్ చల్..

రాత్రి కుక్కల గోల

భయాందోళనలో ప్రజలు ఇళ్లలోకి చొరబడుతున్న కోతులు..
వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పట్టించుకోని అధికారులు..

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజలకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పగటిపూట కోతుల బెడద.. రాత్రివేళ వీధి కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి బయటకు రావాలన్నా, పిల్లలను ఒంటరిగా పంపాలన్నా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం ఏదో ఒక రూపంలో ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇళ్లలోకి చొరబడుతున్న కోతులు..

ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో కోతుల గుంపులు సంచరిస్తున్నాయి. చెట్లపై, ఇళ్ల పైకప్పులపై గుంపులుగా చేరుతున్న కోతులు ఆహారం కోసం ఇళ్లలోకి చొరబడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తలుపులు, కిటికీలు తెరిచి ఉంచితే చాలు.. నిమిషాల్లో ఇంట్లోకి ప్రవేశించి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, వస్తువులను చిందరవందర చేయడం చేస్తున్నాయని వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో కోతులను తరిమే ప్రయత్నం చేస్తే అవి ఎదురుదాడికి దిగుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. దీంతో ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇళ్ల పరిసరాల్లో ఆరబెట్టిన బట్టలు, ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను కూడా కోతులు పాడు చేస్తున్నాయని చెబుతున్నారు.

రాత్రయితే కుక్కల గుంపులు...

పగటి పూట కోతుల బెడదతో సతమతమవుతున్న ప్రజలకు రాత్రి వేళ మరో సమస్య ఎదురవుతోంది. వీధుల్లో గుంపులుగా తిరిగే కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారిని వెంబడించడం, రాత్రి వేళ ఇళ్ల నుంచి బయటకు వచ్చే వారిపై మొరగడం, గుంపులుగా చేరి రోడ్లపై సంచరించడం సాధారణంగా మారిందని స్థానికులు అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు రాత్రి వేళ అత్యవసర పనుల కోసం బయటకు రావాలంటే కుటుంబ సభ్యులు వెంట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు కుక్కల నుంచి తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి పడిపోయే ప్రమాదం కూడా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలలకు వెళ్లే పిల్లలకూ ఇబ్బందులు

కోతులు, వీధి కుక్కల బెడదతో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే సమయంలో రోడ్లపై గుంపులుగా తిరిగే కుక్కలు, ఇళ్ల సమీపంలో సంచరించే కోతుల కారణంగా పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు వెనుకాడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో సమస్య ఎక్కువగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు.

ఎన్ని ఫిర్యాదులు చేసినా.....

కోతులు, వీధి కుక్కల సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా శాశ్వత పరిష్కారం లభించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు చర్యలు తీసుకున్నా కొద్దిరోజులకే పరిస్థితి మళ్లీ మొదటికొస్తోందని చెబుతున్నారు. గ్రామాల్లో కుక్కల సంఖ్య పెరుగుతున్నా వాటి నియంత్రణకు అవసరమైన చర్యలు కనిపించడం లేదని పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకోవాలని డిమాండ్...

గ్రామాల్లో కోతుల బెడదను అరికట్టడంతో పాటు వీధి కుక్కల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, కోతులను పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇలా రోజంతా ఏదో ఒక సమస్యతో ప్రజలు సతమతమవుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపడతారా? లేక సమస్యను ఇలాగే వదిలేస్తారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

బండలింగాపూర్‌లో

ఆర్మీ సైనికుడిపై దాడి..

14 మంది అరెస్ట్.. 14 సెల్‌ఫోన్లు, 7 ద్విచక్ర వాహనాలు, స్టీల్ చేతి కడియం స్వాధీనం

సర్కిల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు మెట్ పల్లి సీఐ సురేష్ బాబు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ గ్రామంలో ఆర్మీ సైనికుడు తిగుర్ల స్వామిపై దాడి చేసిన ఘటనలో 14 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 14 సెల్‌ఫోన్లు, 7 ద్విచక్ర వాహనాలు, దాడికి ఉపయోగించినట్లు పేర్కొన్న స్టీల్ చేతి కడియాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

అర్ధరాత్రి వేళ వాగ్వాదం.. సైనికుడిపై దాడి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 22 రాత్రి వెల్లుల్ల గ్రామానికి చెందిన వన్నెల వికాస్‌పై బండలింగాపూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేశారనే కారణంతో, వికాస్‌కు చెందిన సుమారు 30 మంది స్నేహితులు ద్విచక్ర వాహనాలపై అర్ధరాత్రి దాటిన తర్వాత బండలింగాపూర్ గ్రామానికి వెళ్లారు.అక్టోబర్ 23 తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో గ్రామంలోని హనుమాన్ ఆలయం సమీపంలో బతుకమ్మ ఆడుతున్న వారి పక్క నుంచి వారు వేగంగా, నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా అక్కడే ఉన్న ఆర్మీ సైనికుడు తిగుర్ల స్వామి వారిని ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు స్వామిపై దాడి చేయడంతోపాటు, స్టీల్ చేతి కడియంతో ముఖంపై కొట్టినట్లు పోలీసుల ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు. ఈ దాడిలో ఆయనకు తీవ్ర రక్తగాయాలయ్యాయి.

14 మంది అరెస్ట్.. వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం

బాధితుడు తిగుర్ల స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 24 ఉదయం మేడిపల్లి గ్రామ శివారులోని ఇబ్రహీంపట్నం ఎక్స్ రోడ్డు వద్ద వెల్లుల్ల గ్రామానికి చెందిన 14 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 14 సెల్‌ఫోన్లు, 7 ద్విచక్ర వాహనాలు, ఒక స్టీల్ చేతి కడియాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి



కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న మరికొందరు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.అరెస్టయిన నిందితులు వీరే..1. బావు రమేష్ 2. తుపాకుల స్వామి 3. బావు అఖిల్ 4. లక్కంపల్లి కార్తీక్ 5. మర్రి నీరజ్ 6. లక్కంపల్లి కళ్యాణ్ 7. ఐలేని వంశీ 8. కల్లూరి మహేష్ 9. కల్లూరి వంశీ 10. కాంతి విశాల్ 11. బొబ్బిలి నాగరాజ్ 12. పోచంపల్లి సాయి 13. మంచాల పవన్ 14. కల్లూరి రవి

యువత ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ఈ సందర్భంగా మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సురేష్ బాబు, ఇబ్రహీంపట్నం ఎస్ఐ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా అర్ధరాత్రి వేళల్లో యువకులు అనవసరంగా ఇళ్ల నుంచి బయటకు వెళ్లకుండా, గుంపులుగా తిరుగుతూ గొడవలకు, దాడులకు పాల్పడకుండా పర్యవేక్షించాలని కోరారు.యువత చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలతోపాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, పాస్‌పోర్టు వెరిఫికేషన్ వంటి ప్రక్రియలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ జి. నవీన్ కుమార్ స్పష్టం చేశారు.

– బి. సురేష్ బాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మెట్‌పల్లి

దైవదర్శనం... విషాదాంతం.. !

లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు

అక్కడికక్కడే ఇద్దరు యువకుల దుర్మరణం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని సంతోషంగా తిరుగు ప్రయాణమైన ఆ యువకులను రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. ముందు వెళ్తున్న లారీని వారు ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన శనివారం తెల్లవారుజామున హుజూరాబాద్ మండలం రంగాపూర్ శివారులోని 563వ నంబర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దపల్లి జిల్లా రామగుండానికి చెందిన ఏడుగురు యువకులు ఎర్టిగా కారులో విజయవాడ వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తిరిగి స్వగ్రామానికి పయనమయ్యారు. వీరి కారు రంగాపూర్ శివారులోకి చేరుకోగానే జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని అతివేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం లారీ కిందకు దూసుకెళ్లి పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. ఈ దుర్ఘటనలో రామగుండానికే చెందిన బట్టారి అరవింద్ (20), మచ్చ సాయి (20) అనే ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి కారులోనే ప్రాణాలు విడిచారు. కారులో ఉన్న మిగతా ఐదుగురు ఎరుకల సాయికృష్ణ, మచ్చ ఆదర్శ్, ముఖియా, వివేక్, శ్రీకర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. రెండు





గంటల పాటు శ్రమించి.. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే హుజూరాబాద్ రూరల్ సిఐ వీరబత్తిని శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారు పూర్తిగా లారీ కింద ఇరుక్కుపోవడంతో క్రేన్‌ను రప్పించారు. స్థానికుల సహాయంతో సుమారు రెండు గంటల పాటు శ్రమించి మృతదేహాలను, క్షతగాత్రులను బయటకు తీశారు. అనంతరం హైవేపై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. గాయపడిన ఐదుగురిని హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ ఘటనతో రామగుండంలో తీవ్ర విషాదం నెలకొంది.





నేరాలు-దారుణాలు

ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత భారతమ్మ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కొమిరె గ్రామానికి చెందిన శ్రీమంతుల భారతమ్మ మరణానంతరం ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించి ఆదర్శంగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ వేణు, నిఖిల్ నేత్రదానంపై అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించడంతో



వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు. దీంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలిగింది.నేత్రదానానికి అంగీకరించిన భారతమ్మ కుటుంబ సభ్యులను నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమసాగర్ రెడ్డి, సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఉపసర్పంచ్ మూల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల వెంకటస్వామి, సూత్రాల రవి, సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు కొండ్ర వేణు, నాగవెల్లి నిఖిల్, ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, వాసు, రామకృష్ణారెడ్డి, రమేష్, చంద్రమౌళి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బంధారపు సురేష్ 34 అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల గ్రామస్తుల కథనం ప్రకారం 10 సంవత్సరాల క్రితం రమాదేవి అనే యువతితో వివాహం జరగగా, ఒక కుమారుడు సంతానం కలడు. అప్పులు కాగాఉపాధి కోసం ఇరాక్ వెళ్లి రెండు సంవత్సరాల కు తిరిగి సొంత గ్రామంవచ్చాడు.ఇరాక్ వెళ్లకముందు అప్పులు తీరక తిరిగి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు రావడంతో ఇల్లు నిర్మించుకోవడంతో మళ్లీ అప్పులు అధికంగా అయ్యాయని,తన భార్యతో చెప్పు బాధపడేవాడని,బతుకమ్మ పండుగకు తన భార్య తల్లి గారి ఇంటికి వెళ్లగా, అదే అదునుగా భావించి,23/10/2026 రాత్రి 1గంటల సమయంలో తన భార్య అయిన రమాదేవికి ఫోన్ చేసి పురుగుల మందు తాగుతున్నానని చెప్పడంతో, తన పెద్ద బావ, చిన్న బావ అయినా బందారపు అంజయ్య స్వామి ల కు ఫోన్ లో చెప్పగా, చికిత్స నిమిత్తం తన సొంతకారులో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మృతి చెందాడని వైద్యులు తెలపడంతో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై బి. మల్లేశం తెలిపారు.

మహిళపై కేసు నమోదు

చందుర్తి,అక్టోబర్ 24, ప్రభాత వార్త మహిళలను అసభ్య పదజాలంతో కించపరుస్తూ, ఇతరులతో శారీరక సంబంధాలు ఏర్పాటు చేస్తూ మానసిక శోభకు గురి చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

చందుర్తి ప్రభాతవార్త పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఎస్పీ ఆదేశాల మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ లో శనివారంఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చందుర్తి ఎస్సై జె.రమేష్ విద్యార్థులకు ఆయుధాల వినియోగం. పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతు వేదికలో ఘనంగా కేతి బచావో అభియాన్

మేడిపల్లి, ప్రభాతవార్త :

ములుగు ప్రాంతంలో పట్టుపురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పట్టుపురుగుల రైతు దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఆర్ఎస్ఆర్ఎస్, ములుగు సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ బి. తిరుపం రెడ్డి నిర్వహించారు. రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్, పొలాసకు చెందిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రామకృష్ణ, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, పంట మార్పిడిలో భాగంగా సెరికల్చర్‌ను ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా చేపట్టడం వల్ల రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని వివరించారు. ఒక ఎకరంలో సెరికల్చర్ ద్వారా నెలకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రెండు ఎకరాలు ఉన్న రైతులు సంవత్సరానికి 10 నుంచి 18 పంటలు పొందే అవకాశాలు, వాస్తవ ఆదాయం, పంటల సంఖ్య వాతావరణ పరిస్థితులు, నిర్వహణ, ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ ధరలపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. డాక్టర్



బి. తిరుపం రెడ్డి పట్టుపురుగుల పెంపకం విధానం, దాని ప్రాధాన్యత, పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన మెళకువలను రైతులకు వివరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పట్టుపురుగుల పెంపకాన్ని లాభదాయకంగా కొనసాగించేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ గోన రైతులకు నేలలోని పోషకాల ప్రాముఖ్యత, పంటకు అవసరమైన పోషకాలు, ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, సాయిల్ శాంప్లింగ్ (మట్టిఅవగాహన పెరగడంతో పాటు, ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ షాహిద్ అలీ, వ్యవసాయ విస్తరణ అధికారులు సృజన, గంగాలక్ష్మి, దుర్గాబాలాజీ రెడ్డి, సి ఆర్ పి లు మరియా, రాజశ్రీ రైతులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన దాతలు.. మానవత్వం చాటుకున్న వైనం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పూసల గీత (35) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న దాతలు స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. సోషల్ మీడియా ద్వారా చేసిన విజ్ఞప్తికి స్పందించి గీత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న దాతలు రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం రూ.10 వేల సాయం అందించి కుటుంబానికి అండగా నిలిచింది. మొత్తం రూ.40 వేల ఆర్థిక సాయం అందడంతో బాధిత కుటుంబానికి కొంత ఊరట లభించింది. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన దాతలను గ్రామస్థులు అభినందించారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా మేమున్నాం అంటూ ముందుకొస్తున్న దాతలు గల్ఫ్ సోదరులు గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా తమవంతు సహాయ సహ కారాలు అందిం స్థామన్నారు. దాతల సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు.

సాగు సంరక్షణ కార్యక్రమంపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చిన్నమెట్ పల్లి గ్రామ పంచాయతీ వద్ద సాగు సంరక్షణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ ప్రస్తుతం పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రత 2 డిగ్రీలు పెరగడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతులు యాసంగిలో వరి పంట సాగుచేసి నష్టపోవద్దని, నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఆరుతడి పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని కోరారు. పెసర, మినుము విత్తనాలు సబ్సిడీ పై ఉన్నవని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్ఈఓ అన్వేష్ మాట్లాడుతూ డ్రిప్,స్ప్రింకర్ సబ్సిడీ గురించి అలాగే ఆయిలపామ్ సాగు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్ రహీం, ఏఈవో ఫమీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నీటి పొదుపే లక్ష్యం.. ప్రత్యామ్నాయ పంటలే మార్గం! ..

కేత్ బచావో అభియాన్‌తో రైతులకు అవగాహన..

పంటల సంరక్షణ నుంచి భూసార పరిరక్షణ వరకు అధికారుల సూచనలు



కొడిమ్యాల, ప్రభాతవార్త: భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో రైతులు సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవడం, పంటలపై చీడపీడలను ముందు గానే గుర్తించడం, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కొడిమ్యాల మండలంలోని సురంపేట, గంగారం తండా గ్రామాల్లో నిర్వహించిన కేత్ బచావో అభియాన్ (సాగు పొలాల సంరక్షణ కార్యక్రమం)లో రైతులకు పలు కీలక సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి మాట్లాడుతూ యాసంగి సాగుకు అవసరమైన నీటి వనరులు పరిమితంగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మొక్కజొన్న, పెసర, మినుములు, శనగలు, నువ్వులు వంటి పంటలను స్థానిక పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యతను బట్టి సాగు చేయాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ, అనవసరమైన నీటి వృథాను నివారించాలని కోరారు. పంట కోతల అనంతరం మిగిలిన అవశేషాలను కాల్చివేయడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలకు నష్టం కలగడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని అధికారులు వివరించారు. వాటిని పశుగ్రాసంగా వినియోగించడం లేదా తగిన విధంగా నేలలో కలియదున్నడం ద్వారా భూసారాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం దీర్ఘకాలంలో రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. వరి పంటలో కంకినల్లి, రెల్ల రాల్చుపురుగు (కట్‌వార్మ్/కత్తెర పురుగు) వంటి చీడపీడల లక్షణాలు కనిపిస్తే రైతులు అప్రమత్తంగా ఉండాలని పి. జ్యోతి సూచించారు. తెగుళ్లు, పురుగుల ఉధృతిని గుర్తించి వ్యవసాయ శాఖ అధికారుల సలహాతో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. సమస్యను గుర్తించకుండా విచక్షణారహితంగా పురుగుమందులు పిచికారీ చేయకుండా, సిఫారసు చేసిన మందులను సూచించిన మోతాదులోనే వినియోగించాలని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ అధికారి మంజువాణి మాట్లాడుతూ యాసంగిలో తక్కువ నీటితో సాగు చేయగల, తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే అనుకూలమైన కూరగాయలు, పూల పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆదాయ అవకాశాలను పెంచుకోవచ్చని తెలిపారు. మామిడి, ఆయిల్‌పామ్ తోటలను వేసవి ఎండల నుంచి రక్షించేందుకు డ్రిప్ పద్ధతిలో అవసరమైన నీటిని అందించాలని సూచించారు. సాగు ఖర్చులను తగ్గించుకోవడం, నీటి వనరులను కాపాడుకోవడం, భూసారాన్ని పెంపొందించడం, పంటలను చీడపీడల నుంచి రక్షించుకోవడం వంటి అంశాలపై అధికారులు రైతులకు వివరించారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించి, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురంపేట గ్రామ సర్పంచ్ గంగవ్వ, గంగారం తండా సర్పంచ్ వినోద్ నాయక్, ఏఈఓ రాజేష్, రైతులు పాల్గొన్నారు.



ఐక్యరాజ్య సమితి దినోత్సవం వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సందీప్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి, దేశాల మధ్య ఐక్యత, సహకారాన్ని పెంపొందించడంలో ఐక్యరాజ్య సమితి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాల మధ్య స్నేహభావం, మానవ హక్కుల పరిరక్షణ, సమానత్వం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతి, సహనం, మానవతా విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందుతాయని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్‌కు ఘన సన్మానం..

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్‌ను మన్నెగూడెం గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సింభోజి మధుబాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మల్లేష్ చేస్తున్న కృషిని మధుబాబు కొనియాడారు. భవిష్యత్తులోనూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు, జాతీయ రహదారి ఎన్ హెచ్ 63పై జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ షౌకత్ అలీ (62) మృతి చెందాడు. వివరాల ప్రకారం కోరుట్ల పట్టణంలోని నిజాంపురకు చెందిన షేక్ షౌకత్ అలీ వెంకటాపూర్ గ్రామంలో గోనె కోసం వెళ్ళి, తన టీవీఎస్ ఎక్స్ ఎల్ వాహనం నంబర్ టీఎస్18డీ 3265పై వెంకటాపూర్ గ్రామం నుండి వెంకటాపూర్ ఎక్స్ రోడ్డు వద్దకు చేరుకున్నాడు. అదే సమయంలో కోరుట్ల నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు నంబర్ టీఎస్ 2ఈ జెడ్5410 డ్రైవర్ లింగ సాయి శరత్, కారును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి షౌకత్ అలీ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో షౌకత్ అలీ తలకు, కుడి కాలికి, వీపుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం జగిత్యాలలోని ఆరోగ్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఎం.డి. సుజాహిద్ అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు.

ప్రజలకు మెరుగైన
వైద్య సేవలు అందించాలి

జీజీహెచ్ తనిఖీలో కలెక్టర్ చిత్రా మిశ్రా

వార్డులు తిరుగుతూ సౌకర్యాలు పరిశీలన

శుభ్రత, సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం



కరీంనగర్, ప్రభాతవార్త : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)కి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వైద్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీనతో కలిసి ఆసుపత్రిలోని ఎమ్ ఎన్ డబ్ల్యూ యూనిట్, ఫిమేల్ వార్డు, ఓపీ, సర్జికల్ తదితర వార్డులను పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతగా చేపట్టడంలో రాజీ పడొద్దు.జీజీహెచ్ లో రోగులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మరమ్మత్తుల కోసం కలెక్టర్ ఇటీవల రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా కొనసాగుతున్న పనుల వివరాలను టీజీఎంఐడీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జరుగుతు న్నప్యాచ్ వర్క్ లు, మరుగుదొడ్ల పనులు, గదుల్లో, కిటికీల పనులు, ఇతర మరమ్మతులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో చేపట్టి.. గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్రిటికల్ కేర్ సెంటర్ పరిశీలన.గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.ఆరున్నర కోట్లతో ఏర్పాటు చేసిన క్యాత్ ల్యాబ్ మిషన్లు ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్ ను కలెక్టర్.. వైద్య అధికారులతో కలిసి సందర్శించారు. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అవసరమైన వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరిం టెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, వైద్య సిబ్బంది ఉన్నారుమున్సిపల్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో రోగుల సహాయకుల కోసం రూ. 35 లక్షలతో ఏర్పాటు చేసే విశ్రాంతి గదుల షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.





అమరుల త్యాగాలు చిరస్మరణీయం!

పోలీసు కుటుంబాలకు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుంది

గురుద్వారాలో ప్రత్యేక అర్దాస్ నిర్వహించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని అందించడమే పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం కరీంనగర్‌లోని స్థానిక గురుద్వారాలో సీపీ గౌష్ ఆలం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గురుద్వారా ప్రబంధక్ కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక అర్దాస్‌లో పాల్గొని అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. దేశం, సమాజం కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సిబ్బంది త్యాగాలను స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది క్షేమం, ప్రజల సంక్షేమం, సమాజంలో శాంతిసామరస్యాలు వెల్లివిరియాలని ప్రార్థనలు చేశారు.

త్యాగాలకు వెలకట్టలేం!

ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తుంటారని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.

వారి సేవలను కేవలం సంస్మరణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.పోలీసు అమరవీరుల కుటుంబాలు చేసిన త్యాగాలను కూడా సమాజం గుర్తించాలని అన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడం తీరని లోటని, అటువంటి కుటుంబాలకు అండగా నిలవడం పోలీసు శాఖ బాధ్యత అని స్పష్టం చేశారు. అమరుల కుటుంబాల సంక్షేమానికి శాఖ ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సీపీ సూచించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత పెరిగేలా విధులు నిర్వహించాలని, సమాజంలో శాంతి, భద్రతలు నెలకొల్పేందుకు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ద్వారా వారి సేవలను స్మరించుకోవడంతో పాటు, విధి నిర్వహణలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీతో పాటు ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, టౌన్, ట్రాఫిక్ సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, గురుద్వారా ప్రబంధక్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై భద్రతను పరిశీలించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : నూతనంగా నిర్మించిన వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారి (ఎన్ హెచ్ 563) పై భద్రతా ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, శనివారం పరిశీలించారు. కొత్తగట్టు వద్దగల హైవే పెట్రోలింగ్ యూనిట్, టోల్ ప్లాజా కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాల పనితీరును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ప్రమాదాలు జరిగినప్పుడు ఖిగోల్డెన్ అవర్‌ఖిలో స్పందించి క్షతగాత్రులను వేగంగా ఆసుపత్రులకు తరలించేలా సమన్వయం ఉండాలని సూచించారు. మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలపై సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కేశవపట్నం ఎస్సై శేఖర్, టోల్ ప్లాజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్ల మ్యూల్ ఖాతాలపై పోలీసుల కొరడ

కమీషనరేట్ వ్యాప్తంగా 29 కేసులు నమోదు, 88 మందిపై చర్యలు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : సైబర్ మోసాలకు వినియోగించే మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై పోలీసులు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు చేపట్టారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దర్యాప్తులో ఉన్న సైబర్ క్రైమ్ కేసులకు సంబంధించి నమోదైన వివరాలను సీపీ గౌష్ ఆలం వెల్లడించారు.జిల్లాలోని మొత్తం 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 29 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, వీటిలో మొత్తం 122 మందిని నిందితులుగా గుర్తించారు. వీరిలో 89 మందికి సంబంధించి అరెస్ట్‌లు లేదా చట్టపరమైన నోటీసులు జారీ చేయడం పూర్తి కాగా, మిగిలిన 33 మంది నిందితుల అరెస్ట్ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని సీపీ తెలిపారు.పోలీస్ స్టేషన్ల వారీగా వివరాలు: కరీంనగర్ 1 టౌన్: 6 కేసులు, 20 మంది నిందితులు (13 మందిపై చర్యలు, 7 పెండింగ్) కరీంనగర్ 2 టౌన్: 5 కేసులు, 26 మంది నిందితులు (16 మందిపై చర్యలు, 10 పెండింగ్) కరీంనగర్ 3 టౌన్: 2 కేసులు, 12 మంది నిందితులు (10 మందిపై చర్యలు, 2 పెండింగ్) కరీంనగర్ రూరల్: 1 కేసు, 06 నిందితులు, 01 పై చర్యలు, 05నిందితులు అరెస్ట్ పెండింగ్ జమ్మికుంట టౌన్: 3 కేసులు, 15 మంది నిందితులు (11 మందిపై చర్యలు, 4 పెండింగ్) హుజూరాబాద్ టౌన్: 2 కేసులు, 10 మంది నిందితులు (9 మందిపై చర్యలు, 1 పెండింగ్) కొత్తపల్లి: 2 కేసులు, 5 గురు నిందితులు (అందరిపై చర్యలు పూర్తి) మానకొండూరు: 2 కేసులు, 3 గురు నిందితులు (1 చర్యలు పూర్తి, 2 పెండింగ్) చొప్పదండి: 1 కేసు, 5 గురు నిందితులు (అందరిపై చర్యలు పూర్తి) ఇల్లందకుంట: 1 కేసు, 5 గురు నిందితులు (అందరిపై చర్యలు పూర్తి) గంగాధర: 1 కేసు, 6 గురు నిందితులు (అందరిపై చర్యలు పూర్తి) ఎల్.ఎం.డి. కాలనీ: 1 కేసు, 7 గురు నిందితులు (6 గురిపై చర్యలు, 1 పెండింగ్) సైదాపూర్: 1 కేసు, 1 నిందితుడు (చర్యలు పూర్తి) వీణవంక: 1 కేసు, 1 నిందితుడు (అరెస్ట్ పెండింగ్) కేశవపట్నం రామడుగు: ఎటువంటి కేసులు నమోదు కాలేదన్నారు పోలీసుల హెచ్చరిక: తమ బ్యాంక్ ఖాతాలను, ఏటీఎం కార్డులను, లేదా ఓటీపీలను ఇతరులకు అద్దెకు ఇవ్వడం గానీ, కమీషన్ల ఆశ చూపి చేసే లావాదేవీలకు వినియోగించడానికి ఇవ్వడం గానీ నేరమని పోలీసులు స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లకు సహకరించే ఖాతాదారులను కూడా చట్టపరంగా నేరంలో భాగస్వాములుగానే పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఓబులాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

మల్యాల, ప్రభాతవార్త : మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో ఆదివారం రోజు నిర్వహిస్తున్న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓబులాపూర్ సర్పంచ్ గ్యాదం కుమార్ కోరారు, జగిత్యాలకు చెందిన సాయిరాం పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి పలువురు వైద్యులు హాజరవుతున్నందున, ఈ శిబిరం కు వివిధ ఆరోగ్య సమస్యలు కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుమార్ కోరారు,

టీజీపీఎస్సీ పరీక్ష కేంద్రాల పరిశీలన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ నగరంలోని వివేకానంద డిగ్రీ కళాశాల, హుజూరాబాద్‌లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలల్లో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ సైంటిస్ట్, అనలిస్ట్ గ్రేడ్।। ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలను శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రత కల్పించామని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేస్తూ, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించినట్లు వెల్లడించారు. సీసీ కెమెరాల నిఘా, బయోమెట్రిక్ విధానం, అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేశారు.ఈ తనిఖీల్లో పోలీస్ అధికారులు, కేంద్రాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.



మెట్ పల్లి లో బీజేపీ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చా

ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై చర్చ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మెట్పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం 'చాయ్ పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లు, ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకత, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం పోషిస్తున్న పాత్రపై చర్చించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం, ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి చర్చలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ యాచమనేని అనూప్ రావు, పూజ అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, మెట్పల్లి పట్టణ బీజేపీ ఇన్చార్జి రుద్ర



శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు జంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, ఐటీ సెల్ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు భోగ దత్తాత్రి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పుల్ల సౌజన్య గౌడ్, మహిళా నాయకులు వరలక్షి ్మ, కళ్యాణి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శంకు ప్రసాద్, కోశాధికారి తల్లోజి భాస్కర్, బొమ్మల రామస్వామి, తోకల సత్యనారాయణ, తిరుసుల అర్జున్, కలాలి రాజిరెడ్డి, గుంటుక హనుమాన్లు, మొగిలిపాక హరికృష్ణ, యువమోర్చా అధ్యక్షుడు గోపన రమేష్ యాదవ్, శంభో శివ, గుండవెల్లి శేఖర్, లోకని సంజీవ్తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

.యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ప్రభాత వార్త కోనరావుపేట

భూముల రీ సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో సర్వే ప్రారంభించే ముందు ఏయే సర్వే నంబర్లలో భూముల రీ సర్వే చేపట్టనున్నారో రైతులకు ముందుగానే సమాచారం అందించాలని ఆదేశించారు.రీ సర్వేతో పాటు ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. భూముల రీ సర్వేపై రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని,



అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలిసూపర్ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలు సాగు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.యాసంగి సీజన్లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలనుసాగుచేయాలని తెలిపారు.ఆయిల్పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తురక కాశల సంక్షేమానికి ఏటా రూ.100 కోట్ల నిధులు కేటాయించాలి

.రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్

ప్రభాత వార్త కోనరావుపేట

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప సంఖ్యలో ఉన్న తురక కాశలను ప్రభుత్వం గుర్తించి, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తురక కాశ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ కోరారు. తురక కాశల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో ఏటా రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని తురక కాశ యువకులను ఏకం చేయడంతోపాటు వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్లోని చాంద్నగర్లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. వారం రోజుల పాటు కొనసాగిన ఈ పోటీల్లో తెలంగాణలోని 23 జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ తురక కాశ సామాజిక వర్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి తదితర రంగాల్లో ఆ వర్గానికి అండగా నిలవాలని కోరారు.యువతలో ఐక్యతను పెంపొందించేందుకు, క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని



పేర్కొన్నారు.నల్గొండ జట్టుకు ప్రథమ బహుమతిరాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో నల్గొండ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిగా రూ.50 వేలు గెలుచుకున్నారు.హనుమకొండ జిల్లా క్రీడాకారులు ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు సాధించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, రాష్ట్ర లీగల్ సెల్ ఇన్చార్జి యామిన్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, షాదుల్లా, సహాయ కార్యదర్శి సయ్యద్ హలీం, ప్రచార కార్యదర్శి సయ్యద్ ముఖిమ్, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, అడ్వకేట్ మహమ్మద్, వార్డు సభ్యుడు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

భైరి నడ్పి రాజం కుటుంబాన్ని పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మల్లాపూర్ ప్రభాతవార్త:

ఇటీవల మృతి చెందిన భైరి నడ్పి రాజం కుటుంబాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమ్మెల్యే భావోద్వేగానికి గురయ్యారు. చిన్నతనంలో రాజం తనను ఎత్తుకొని పెంచిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన చూపిన ఆప్యాయతను స్మరించుకున్నారు. తాను ఎప్పుడు రాఘవపేట గ్రామానికి వచ్చినా రాజం వచ్చి కలిసేవారని, ఆప్యాయంగా పలకరించేవారని గుర్తు చేసుకున్నారు. తన చిన్ననాటి నుంచి ఆప్యాయతను పంచుతూ, ఎల్లప్పుడూ తనతో అనుబంధాన్ని కొనసాగించిన రాజం మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రాజం కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి



ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, రాజం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు కుమార్, వార్డు సభ్యులు మాధం సాగర్, నాయకులు తోట సంతోష్, కుటుంబ సభ్యులు భైరి రవికుమార్ యాదవ్, రాకేష్ యాదవ్, రాజు కుమార్ యాదవ్, పెద్ద రాజం, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

మెట్పల్లి వార్త

నీటి సంఘం అధ్యక్షుడిగా రమేష్

మెట్పల్లి రూరల్,ప్రభాతవార్త



:మండలంలోని ఆత్మకూర్ పెద్ద చెరువు సంరక్షణ నీటి సంఘం అధ్యక్షుడిగా రాజారపు రమేష్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా కుల సంఘాల పెద్దమనుషులు, గ్రామాభివృద్ధి కమిటీ సమావేశమై పెద్ద చెరువు సంరక్షణకు కమిటీ ని నియమించడం జరిగింది. చెరువు కమిటీ అధ్యక్షు రమేష్ మాట్లాడుతూ.. పెద్ద చెరువు ఆయకట్టు పరిధిలో సమస్యల పరిష్కారం కోసం రైతులకు చేదోడుగా ఉంటానని అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారామ్,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి,విడిసి అధ్యక్షులు గాండ్ల సంపత్, ఉపాధ్యక్షులు నోముల రవి,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పరామర్శ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన ఆత్మీయుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఆయా గ్రామాల్లో మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్టసమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే పర్యటనతో ఆయా గ్రామాల్లో మృతుల కుటుంబాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు సానుభూతి తెలిపారు.

ప్రజా భద్రతే ప్రథమ లక్ష్యం

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ చొరవ చూపారు. గ్రామంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటాన్ని గుర్తించి, ఈ సమస్యను సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రమాదాల నివారణకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ లక్ష ్యమని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ ఏఈతో పాటు లైన్మెన్లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజా భద్రతే ప్రథమ లక్ష ్యంగా, గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఛిద్రవేణి నరేష్, జిన్న సమత అర్జున్, లైన్మెన్ శ్రీనివాస్తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు

ఇంచార్జ్ ల పాలనలో తంగళ్లపల్లి మండలం

పూర్తిస్థాయి అధికారులు లేక ప్రజల అవస్థలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అతిపెద్ద మండలాల్లో ఒకటైన తంగళ్లపల్లి మండలం ప్రస్తుతం ఇంచార్జ్ అధికారుల పాలనలో అతలాకుతలమవుతోంది. మండలానికి కీలకమైన తహసీల్దార్ మరియు ఎంపీడీవో పోస్టుల్లో పూర్తిస్థాయి అధికారులు లేకపోవడంతో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది.మండలానికి పూర్తిస్థాయి తహసీల్దార్ లేరు. ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ ఇంచార్జ్ తహసీల్దార్ గా వ్యవహరిస్తున్నారు.దీంతో రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు,భూ భారతి సమస్యలు పరిష్కారం కావడం లేదు.కులం,ఆదాయం,నివాస ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు రోజుల తరబడి మండల కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని,ఫైళ్లు పెండింగ్ లో ఉంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కూడా ఇంచార్జే కావడంతో గ్రామ పంచాయతీల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.ఉపాధి హామీ



పనులు,పల్లె ప్రగతి నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులు సకాలంలో వినియోగం కావడం లేదు.దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.అధికారులకు, ప్రజలకు,ప్రజాప్రతినిధులకు మధ్య సమన్వయ లోపం ఏర్పడటంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు పూర్తిస్థాయిలో చేరడం లేదు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యమివ్వాలి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రామకృష్ణ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని,ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి,తహసీల్దార్ సురేష్,ఎంపిడివో శశికళ,మండల,గ్రామ స్థాయి అధికారులు,వివిధ శాఖల ప్రతినిధులు,సర్పంచులు పాల్గొన్నారు.

జిల్లాలో మొదటి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాదాసు అనిల్

ముస్తాబాద్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20262027 ఖరీఫ్ సీజన్ లో మొదటి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని నామపూర్ గ్రామములో సర్పంచ్ మాదాసు అనిల్ ఆధ్వర్యములో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టు బాటు ధర అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.20262027 సంవత్సరానికి గాను ధాన్యము యొక్క నాణ్యత ఆధారంగా క్వింటాలుకు 2461 రూపాయల మద్దతు ధర లభించనుందని తెలిపారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో కొనుగోలు చేసుకోవాలని కోరారు.ధాన్యం,తూకం,నాణ్యత పరిశీలన,గన్ని బ్యాగులు,హమాలీలు రవాణా వంటి అంశాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మండలములోని ఆయా గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షి ంచాలనితెలిపారు.ఈ కార్యక్రమములో నామాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కొమురయ్య, మండల తహశీల్దార్ మహ్మద్ అబ్దుల్ ఫారూఖ్,ఆత్మ కమిటీ చైర్మన్ కొడం రాజిరెడ్డి,ముస్తాబాద్ ఉప సర్పంచ్ విజయ్ రెడ్డి,ఆరుట్ల మహేష్ రెడ్డి, శీల ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి,రంజాన్ నరేష్,ఏపీఎం రాజనర్సు, సీసీ శోభన్ బాబు,పార్టీ నాయకులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రసా భసగా మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ ఎంపిడిఓ లచ్చాలు ఆధ్వర్యములో మండలస్థాయి అధికారుల సమీక్ష సమావేశాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నిర్మల మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో ఎల్నినో ప్రభావం వలన తీవ్ర కరువు ఏర్పడే పరిస్థితి వుందని,ఆరుతడి పంటలను వేయాలని సూచించగా,సర్పంచ్ ఫోరం ల మండల అధ్యక్షులు చిగురు నరేష్ మాట్లాడుతూ అధికారులు సరైన క్రమములో విధులు నిర్వహిస్తే నీళ్ళు రావా? పంటలు పండవా? అనీ ప్రశ్నించారు..ఇప్పటికీ ఎన్ని మండల స్థాయి సమావేశాలు నిర్వహించిన అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్ర స్థాయిలో పాల్గొనక,గ్రామాల్లో విధులు నిర్వహించక పోవడం పై ఆయా గ్రామాల సర్పంచులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.

కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

.ఆవరణలో వసతుల పరిశీలన..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యం(కేజీ బీవీ) విద్యాల యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు.ముందుగా ఉపాధ్యా యులు,సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం కిచెన్ ఆవరణ, ఫ్రీజర్, సరుకులు తనిఖీ చేసి.. అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అలాగే కంప్లైంట్స్ బాక్స్ పరిశీలించి,ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయని ఆరా తీశారుకంప్లైంట్స్ బాక్స్ లో వచ్చే ఫిర్యాదులపై స్పందించాలని, ఆయా సమస్యలు రాకుండా ముందస్తుగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తెర్లుమద్దిలో ఎస్సిఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలము తెర్లుమద్ది గ్రామ బొడ్రాయి వద్ద దసరా పండగ రాత్రి సమయములో డిజేనడుస్తుండగా,ఆవమని అడిగిన ఎస్సి సామాజిక వర్గానికి చెందిన కొమ్మెట మధును,అతని భార్యను, అన్నను,అదే గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా కొట్టగా ఆ వ్యక్తులపై శుక్రవారం ముస్తాబాద్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా,సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యములో శనివారం ఆ ఆరుగురు వ్యక్తులపై విచారణ జరిపి ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ముస్తాబాద్ ఎస్సైజ్యోతి తెలిపారు.

సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త

సీఎంఆర్ లక్ష ్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా!!పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి 2024 25, అలాగే 202526 ఖరీఫ్, యాసంగి సీజన్ సీఎంఆర్ డెలివరీ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులుతో కలిసి జిల్లా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షి ంచాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష ్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి.. సీఎంఆర్ డెలివరీ చేయించాలని సూచించారు.

సిరిసిల్ల వార్త

ఉత్తమ వైద్య సేవలతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

ిసిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



వైద్య కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు డాక్టర్లుగా ఉత్తమ వైద్య సేవలు అందించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సమాజంలో వైద్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. వైద్య విద్య అభ్యసించేందుకు చాలా కష్ట పడాల్సి ఉంటుందని, నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఈ అవకాశం వస్తుందని వివరించారు. వైద్యుల సేవలు చాలా కీలకమని స్పష్టం చేశారు. గర్భిణులు, పిల్లలు, వివిధ రోగాలతో బాధ పడే వారికి వైద్యులు ఎంతో ఓపికతో సేవలు అందిస్తారని కొనియాడారు. వైద్యులు తాము ఎంచుకున్న విభాగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. సమాజ సేవలో భాగంగా వైద్యులు కొందరికైనా ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు వైద్యం, సేవల్లో మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాక్షి ంచారు. వైద్యులు తమ ఆరోగ్యం, ఆహారం శ్రద్ధ పెట్టాలని సూచించారు. సిరిసిల్ల వైద్య కళాశాల, బాలికల, బాలుర హాస్టల్ నిర్మాణ పనులను తాను పలుమార్లు సందర్శించానని గుర్తు చేశారు. ప్రస్తుతం బాలికల హాస్టల్ వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. మెడికల్ కాలేజీ, బాలుర హాస్టల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరలోనే వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ నిర్విష, తహసీల్దార్ మహేష్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను సమర్థవంతంగా అమలు చేయాలని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ కోరారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఉపేంద్ర చారిని శనివారం కలిసి శాలువాతో సత్కరించారు.దివ్యాంగులపై వివక్ష,వేధింపులు జరగకుండా వారి హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.చట్టంలోని నిబంధనలు,ఉల్లంఘనలకు సంబంధించిన శిక్షల వివరాలు ప్రజలకు తెలిసేలా పోలీస్ స్టేషన్ ఎదుట అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కట్కూరి తిరుపతి పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా జమాల్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మహమ్మద్ జమాల్‌ను మరోసారి నియమించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు.ఇల్లంతకుంట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహమ్మద్ ఫహీంకు నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా జమాల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని,ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,రాష్ట్ర మైనార్టీ చైర్మన్ ఇర్ఫాన్ అలీ,వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి,కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తాటిపల్లి మొరపల్లి శివారులో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్

నేడు మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన

భూమి పూజ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్(ఖీ శంకుస్థాపన కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గం సిద్ధమైంది. తాటిపల్లి మొరపల్లి శివారులోని 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ పాఠశాల భూమిపూజ, సభా స్థలాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. నేడు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఈ భూమిపూజ కార్యక్రమం వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం,క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో అందించడమే ఈ ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్యను అందించేలా 2,500 మంది విద్యార్థులకు, 500 మంది సిబ్బందికి ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చల్గల్‌లో సహజ వ్యవసాయానికి స్థలం కేటాయించడంతో, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తాటిపల్లిమొరపల్లి వద్ద 25 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.గతంలో ఉన్నత అధికారులకు శిక్షణ ఇచ్చిన వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ కేంద్రం గత ప్రభుత్వంలో నిర్వీర్యమైందని,అదే స్థలంలో ఇప్పుడు విద్యా కేంద్రాలు పురుడు పోసుకుంటున్నాయని గుర్తుచేశారు.వీటితో పాటు కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. జగిత్యాలకు ఈ పాఠశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. నేడు జరగబోయే భూమిపూజ కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ,ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు,మాజీ జడ్పిటిసి పెండెం రాములు,సర్పంచులు కట్ట రాజేందర్,బొలిశెట్టి గంగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం గౌడ్,మాజీ ఏఎంసి చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, అడువల లక్ష్మణ్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ దుమాల రాజ్ కుమార్,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ భూమా రెడ్డి,సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా, ఏఎంసి డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ నీరటి గంగారెడ్డి,ప్రజాప్రతినిధులు, అధికారులు శశి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించి, భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ

రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి రీ సర్వే చేపట్టాలి

భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి: లోకేశ్ కుమార్ సమీక్ష



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచించారు. శనివారం భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల రీ సర్వే పురోగతి, బృందాల ఏర్పాటు, అటవీ సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జగిత్యాల సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే పనులు సక్రమంగా సాగేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అటవీ సరిహద్దు వివాదాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రీ సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న రైతులకు కూడా వారి భూముల్లో సర్వే నిర్వహించే తేదీలను ముందుగానే తెలియజేసి, వారు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రీ సర్వే సందర్భంగా క్షేత్రస్థాయి రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.రీ సర్వే పనులకు అవసరమైన అదనపు రోవర్ పరికరాలను ప్రభుత్వం తగిన సంఖ్యలో సమకూరుస్తుందని తెలిపారు. భూ భారతి తరహాలో రీ సర్వే కోసం ప్రత్యేకంగా కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. సిబ్బంది, పరికరాలను సమర్థంగా వినియోగించుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, ఆర్డీఓ లు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు, కలెక్టరేట్ ఏవో కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: వ్యవసాయంలో వచ్చే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో 9 లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన ఆధునిక వ్యవసాయ డ్రోన్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగిత్యాల నియోజకవర్గం సంపూర్ణంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఇక్కడి రైతాంగం మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. రైతులకు అందుబాటు ధరలో సాంకేతిక సేవలు అందించేందుకు ప్యాక్స్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.పంటలకు డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారీ చేయడం వల్ల రైతులు,కూలీలకు శారీరక శ్రమ తప్పడంతో పాటు క్రిమిసంహారకాల ప్రభావం పడకుండా ఆరోగ్య భద్రత చేకూరుతుందని తెలిపారు. తక్కువ ఖర్చు,తక్కువ సమయంలో పిచికారీ పూర్తవుతుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణను ఎంతగానో ప్రోత్సహిస్తూ సబ్సిడీలు అందిస్తోందని,రైతులు సహకార సంఘాలు ఈ అవకాశాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. జగిత్యాలకు వ్యవసాయ రంగంలో ఎంతో ఘనమైన చారిత్రక ప్రాధాన్యత ఉందన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.1980 కంటే ముందే ఇక్కడ చల్లగల్,పొలాస వ్యవసాయ క్షేత్రాలు,అగ్రోస్ ఇండస్ట్రీస్ వంటి కీలక సంస్థలు నెలకొల్పబడ్డాయని,గతంలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యాలయాలు, అధికారుల నివాసాలు జగిత్యాల కేంద్రంగానే పనిచేసేవని తెలిపారు. అయితే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఇక్కడి పలు ముఖ్యమైన కార్యాలయాలు వేరే ప్రాంతాలకు తరలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాలకు నిధులు మంజూరు చేస్తామని చెబుతున్నప్పటికీ, అవి ఇప్పటివరకు కేవలం ప్రకటనలకే పరిమిత మయ్యాయని విమర్శించారు.దేశంలోనే మొదటిసారిగా కంప్యూటరీకరణ పూర్తి చేసుకున్న తెలంగాణ సహకార సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,అదే బాటలో రైతుల సంక్షేమం కోసం ప్యాక్స్ మరింత చురుగ్గా సేవలందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, సీనియర్ నాయకులు బండ శంకర్,సమిండ్ల శ్రీనివాస్,అడువాల లక్ష్మణ్, పెండెం రాములు, నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం, ఎన్ఆర్ఐ సెల్ చాంద్ పాషా,సర్పంచ్ కట్ట రాజేందర్, కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్,సేవాదళ్ కార్యదర్శి ముకేష్ ఖన్నా,సీఈఓ వేణుతో పాటు పీఏసీఎస్ డైరెక్టర్లు పునుగోటి పురుషోత్తం రావు, నీరటి గంగారెడ్డి,జుంబర్తి శంకర్,నాగిరెడ్డి గంగారెడ్డి,అదరవేని రాజయ్య,మంచాల మల్లేశం,నట్టి వెంకటేశం,బల్లని సారయ్య, రేగుంట దుబ్బవ్వ,బొల్లె గంగయ్య,కేతి రెడ్డి సత్యనారాయణ రెడ్డి,స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా చైతన్య ప్రస్థానాన్ని జయప్రదం చేయండి

27, 28, 29 తేదీల్లో ధర్మపురిలో ప్రజా చైతన్య సభలు

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లెల బాలకృష్ణ పిలుపు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా హక్కుల సాధనే లక్ష్యంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య ప్రస్థానాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లెల బాలకృష్ణ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూఈ నెల 27, 28, 29 తేదీల్లో ధర్మపురిలో ప్రజా చైతన్య సభలు నిర్వహిస్తున్నామనికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యలను విస్మరిస్తూ పాలన సాగించడం సరికాదని, ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, రైతుల సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ప్రజా చైతన్య ప్రస్థానం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సంక్షేమం కోసం చేపట్టే పోరాటాలకు ప్రజల మద్దతు కూడగట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా చైతన్య సభల్లో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రస్థానాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి నాయిని శారద, జిల్లా కమిటీ సభ్యుడు కుంచం శంకర్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఆసాది సుజాత, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బండపల్లి రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ సుద్దాల అమితేష్ పాల్గొన్నారు.



ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

ఈ విపత్తును ఎదుర్కోవడానికి ప్రజలు కూడా సిద్ధం కావాలి
నీటిని,విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి
ఈ విపత్తు దాదాపు వంద దేశాలను అతలాకుతలం చేస్తుంది
సహకరించాల్సిన ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి
.సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి.నరేందర్ రెడ్డి.

కరీంనగర్, ప్రభాతవార్త :

ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సిద్ధంగా ఉందని ప్రజలు నీరు,కరెంటు విషయంలో పొదుపు పాటించాలని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎల్నినో కారణంగా అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయని ఎన్నో ఏళ్ల తరువాత ఈ విపత్తు ఏర్పడిందని,ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం సూచించిన విధంగా సహకరించాలని కోరారు.ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి సమస్య అదేవిధంగా విద్యుత్ కొరత సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ రెండిటి విషయంలో ప్రజలు పొదుపు పాటించాలని కోరారు.ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల ఏర్పడిన విపత్తు అయితే ప్రతిపక్షాలు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ప్రభుత్వంపై తోసేసిచేతులుదులుపుకోవాలని చూస్తున్నాయని,ఇటువంటి సందర్భాలలో ప్రతి పక్షాలు భాద్యతగా వ్యవహరించాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ భాద్యతగా వ్యవహరించలేదా అని ప్రశ్నించారు.ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.పార్టీ,ప్రభుత్వ పెద్దల నిర్ణయమే శిరోధార్యంనామినేటెడ్



పదవుల విషయంలో సుడా చైర్మన్ పదవి గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు నరేందర్ రెడ్డి సమాధానం చెప్తూ 30 సంవత్సరాలకు పైగా నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ ఆశించి భంగపడ్డా పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఎవరికి అవకాశం ఇచ్చినా వారితో కలిసి పనిచేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుడా చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినందుకు ఎప్పటికీ కృతజ్ఞతభావంతో ఉంటానని సుడా ఛైర్మన్ గా కూడా ఎంతో నిబద్ధతతో పని చేశానని సుడాకు రెవిన్యూ జనరేట్ చేసి ఆ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇంకా మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికే రీన్యూవల్ కోసం ప్రయత్నిస్తున్నానని నరేందర్ రెడ్డి పేరొన్నారు. కావాలని కొంతమంది లేనిదాన్ని ఉన్నట్టు చూపించి నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని ఎవరేమిటో ప్రజలకు తెలుసని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో , గుండాటి శ్రీనివాస్ రెడ్డి మహమ్మద్,అస్థాపురం రమేష్,జీడి రమేష్,మామిడి సత్యనారాయణ రెడ్డి,సాయిరాం,జిలుకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

కరీంనగర్ మలబార్ లో 'ఆర్టిస్ట్రీ' ఆభరణాల ప్రదర్శన ప్రారంభం.

.నవంబర్ 15 వరకు వజ్రాలు, అన్కట్, రత్నాభరణాలపై 30 శాతం వరకు తగ్గింపు.



.కరీంనగర్, ప్రభాతవార్త :

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ షోరూంలో 'ఆర్టిస్ట్రీ - బ్రాండెడ్ జ్యువెలరీ షో' ప్రారంభమైంది. ముఖ్య అతిథి చొప్పారి జయశ్రీ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. .అనంతరం ఆమె మాట్లాడుతూ కరీంనగర్ వినియోగదారులు ఈ ప్రత్యేక ప్రదర్శనను సందర్శించి తమకు నచ్చిన డిజైన్లను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రదర్శనలో బంగారు, వజ్రాభరణాలు, జాతిరత్నాలతో రూపొందించిన విభిన్న డిజైన్లను అందుబాటులో ఉంచారు. .ఆర్టిస్ట్రీ ప్రదర్శన సందర్భంగా అన్కట్, రత్నాభరణాల తరుగు ఛార్జీలపై, వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్ నవంబర్ 15, 2026 వరకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు.వినియోగదారులకు పారదర్శకమైన ధరలు, బంగారు ఆభరణాలపై బీఐఎస్ హాల్‌మార్క్, హెచ్‌యూఐడీ ధ్రువీకరణ, జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారం మార్పిడిపై నిబంధనలకు అనుగుణంగా విలువ, వజ్రాభరణాల ధ్రువీకరణ వంటి సేవలను సంస్థ అందిస్తోందని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలోషోరూం హెడ్ ఫవాజ్ కబీర్, వివేక్, మేనేజర్ సిద్ధాంత్, సోబే, మార్కెటింగ్ ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

మెడికల్ కాలేజ్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:

ప్రభుత్వ మెడికల్ కాలేజ్, హాస్టళ్ల భవనాల, నర్సింగ్ కళాశాల భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, నెలలోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కొత్తపల్లిలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. పనుల పురోగతి, పెండింగ్ వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల భవనానికి సంబంధించి మిగిలి ఉన్న పనులపై నివేదిక సమర్పించాలని ఆర్ అండ్ బీ డీఈ శ్రీకాంత్ ను ఆదేశించారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో రూ.26 కోట్లతో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల, హాస్టల్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనులు చివరి దశకు వచ్చాయని, నవంబర్ నెలలోగా పూర్తి చేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులం తో అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్

నైపుణ్య ఆధారిత విద్యకే మొదటి ప్రాధాన్యత: అల్ఫోర్స్ అధినేత వి. నరేందర్ రెడ్డి
నర్సరీ నుండి 2వ తరగతి వరకు ప్రత్యేక తరగతులు ప్రారంభం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త

:భారతీయ విద్యా వ్యవస్థ అకాడమిక్స్ పరంగా ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్నప్పటికీ, నైపుణ్య (స్కిల్) ఆధారిత విద్యలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విజయదశమి సందర్భంగా ఆస్ట్రేలియాలో పర్యటించిన ఆయన, అక్కడి విద్యా విధాన విశేషాలను మీడియాకు వెల్లడించారు.అక్టోబర్ 17 నుంచి 22 వరకు పశ్చిమ ఆస్ట్రేలియాలో పర్యటించిన ఆయన, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 12 మంది ఎడ్యుకేషన్ లీడర్లతో కలిసి అక్కడి పలు యూనివర్సిటీలు, పాఠశాలలను సందర్శించారు. అక్కడి విద్యా విధానం, కరిక్యులం ఉపాధి అవకాశాలను సుదీర్ఘంగా పరిశీలించినట్లు తెలిపారు.ఒకేషనల్, టెక్నికల్ విద్య అత్యంత ఆవశ్యకమన దేశంలో విద్య కేవలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డాక్టర్లను తయారు చేసే దిశగానే సాగుతోందని, దీనివల్ల విద్యార్థులందరూ ఆ స్థాయికి చేరలేక నిరుద్యోగ సమస్య పెరుగుతోందని నరేందర్ రెడ్డి తెలిపారు. మనం టెక్నికల్, ఒకేషనల్, స్కిల్ బేస్డ్ కోర్సుల్లో వెనుకబడిపోవడం వల్ల చిన్నపాటి సాంకేతిక పనులకు సైతం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు.అదే ఆస్ట్రేలియాలో ఎంపీసీ, బైపీసీలతో పాటు సీఈసీ, ఎంఈసీ, వెటర్నరీ, ఆర్ట్స్, మ్యూజిక్, స్పోర్ట్స్ తదితర అన్ని రంగాలకూ సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని, అక్కడ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుకుంటున్నారని పేర్కొన్నారు.పాఠశాల స్థాయిలో ఒత్తిడి లేని విద్యా విధానంఆస్ట్రేలియాలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే విద్యా విధానం అమల్లో ఉందనీ, మధ్యలో బోర్డు పరీక్షల ఒత్తిడి లేకుండా



ఇంటర్నల్ ఎగ్జామ్స్‌కు 50 శాతం మార్కులు కేటాయిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూనియర్ కళాశాలలను పాఠశాల స్థాయిలో విలీనం చేసే అంశంపై స్పష్టతనిచ్చిన నేపథ్యంలో, ఈ విధానం మన విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, 8వ తరగతి నుంచే విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులను (బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, అగ్రికల్చర్ సైన్స్, స్పోర్ట్స్) ఎంచుకునే స్వేచ్ఛ అక్కడ ఉందన్నారు. అక్కడ మైనర్ పిల్లల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారని గుర్తుచేశారు.అల్ఫోర్స్‌లో ఇంటర్నేషనల్ కరిక్యులంతల్లిదండ్రుల ఆసక్తి, కోరిక మేరకు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో త్వరలోనే "వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులం"తో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు నరేందర్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఆమోద ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరిందని, రాబోయే విద్యా సంవత్సరంలో నర్సరీ నుంచి రెండో తరగతి వరకు ఈ కరిక్యులంతో తరగతులు నిర్వహిస్తామని వెల్లడించారు.తల్లిదండ్రులకు పిలుపు !! మోలిక వసతుల ఆధునీకరణేవలం మార్కుల కోసం పిల్లలపై తీవ్ర ఒత్తిడి తీసుకురావద్దని, ఐఐటీ, మెడిసిన్‌తో పాటు క్లాట్ సీఏ , అగ్రికల్చర్, స్పోర్ట్స్ వంటి విభిన్న రంగాల వైపు కూడా పిల్లలను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అలాగే తమ విద్యాసంస్థల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ బోర్డులు, లేబరేటరీలను , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాపై పిడి యాక్ట్ అమలు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ పట్టణంలో సంచలనం సృష్టించిన భారీ దోపిడీ కేసులో నిందితులైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ పిడి యాక్ట్ (నిరోధక నిర్బంధ చట్టం) అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గత జూలై 21, 2026 అర్ధరాత్రి వేళ కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్‌లో నివాసముంటున్న మహ్మద్ అజ్మత్ అలీ ఇంట్లోకి ఈ ముఠా సభ్యులు చొరబడ్డారు. దమ్మీ తుపాకులు, కత్తులతో బెదిరిస్తూ అజ్మత్ అలీతో పాటు కుటుంబ సభ్యులపై దాడికి తెగబడ్డారు. ఇంట్లోని వృద్ధులు, మహిళలను విచక్షణారహితంగా కొట్టి, వారిని ఒక గదిలో బంధించి రూ. 25 లక్షల నగదు, బంగారం, వెండి ఆభరణాలు, రెండు మోటార్ సైకిళ్లతో సహా సుమారు రూ. 43 లక్షల విలువైన సొత్తును దోచుకెళ్లారు.ఈ దోపిడీ కేసుపై సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు ఆగస్టు నెలలో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. సమాజ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే



ఇలాంటి కరడుగట్టిన నేరస్థులపై కఠిన చర్యల్లో భాగంగా నేడు (2410 2026) పోలీస్ కమిషనర్ పిడి యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను కరీంనగర్ జిల్లా జైలులోని నిందితులకు అందజేసి, అనంతరం వారిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.పిడి యాక్ట్ నమోదైన నిందితులు అందరూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, మీరట్ నగరం, మదీనా కాలనీ నివాసితులై న మహ్మద్ రజావుద్దీన్ (44) మహ్మద్ అజీమ్ రజా (24) సల్మాన్ !! భూరే !! యాదవ్ (22) సల్మాన్ !! విమన్ (22) మహ్మద్ హసీన్ (19),లకు పీ డీ యాక్ట్ అమలు ఉత్తర్వులను అందించారు

సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలోగోడ పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 25,26న ఇందిరా పార్క్ లో జరిగేధర్నాను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



ఈనెల 25, 26న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో సిఐటియు చలో హైదరాబాద్ మల్టీపుల్ డేస్ ధర్నాను జయప్రదం చేయాలని గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ..లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షి ంచాలని అన్నారు. పిఆర్సి అమలు డీఏ వర్తింపచేయాలని ప్రతి కార్మికుడికి కనీస వేతనం30,000 రూపాయలను చెల్లించాలని, ఉద్యోగ,సామాజిక భద్రత కల్పించాలని, హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, డిమాండ్ల పరిష్కార సాధన కోసం వేలాది మంది కార్మికులతో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదిస్తూ, ప్రభుత్వ రంగా సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు గంపగుత్తగా అమ్మి వేస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. భవిష్యత్ తరాలచదువుకున్న పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం అనేది లేకుండా చేసే కుట్రలో భాగంగానే, ప్రభుత్వ రంగ సంస్థలను లేకుండా చేస్తుందని ఆయన ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఉత్తుత్తి మాటలేనని, కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్నా కాస్త, కుస్తో చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు మూతపడుతూ లక్షలాదిమంది కార్మికుల ఉపాధి పోయి రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నిదర్శనం బిజెపి పాలిత ప్రాంతాల నుండి నిత్యం లక్షలాదిమంది కార్మికులు దక్షి ణాది రాష్ట్రాలకు వలస వస్తున్నారని ఆయన తెలిపారు .బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటే పొట్ట చేత పట్టుకొని ఇక్కడికి వలసలు రావలసిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. వలస కార్మికులతో తక్కువ వేతనాలకు పని చేయిస్తూ శ్రమదోపిడి చేస్తుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి గ్రామపంచాయతీ,మున్సిపల్,అవుట్సోర్సింగ్,స్థానిక సంస్థల ఉద్యోగులు, బీడీ, బిల్డింగ్, ట్రాన్స్పోర్ట్,హమాలి, మధ్యాహ్న భోజనం, అంగన్వాడి, మెడికల్ ఉద్యోగులు తదితర రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జక్కుల రమేష్ యాదవ్, పుల్ల కర్ణాకర్, సుభాష్, సారంగపాణి పోచయ్య,మదనయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రీజినల్ గణిత ఒలింపియాడ్ కు పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థి విద్వాన్ రెడ్డి ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త



:స్థానిక పద్మానగర్ పారామిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచాడు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పబ్బతి విద్వాన్ రెడ్డి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ఖిరీజినల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ఖి కు ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 6న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ (ఐ ఓ క్యు ఎం) పరీక్షలో అతను అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి పరీక్షకు అర్హత సాధించడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సుమారు 8,000 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షలో పాల్గొనగా, వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన మొదటి 200 మంది విద్యార్థులు మాత్రమే తదుపరి దశ అయిన ఆర్ఎమ్ఓ (ఆర్ ఎం ఓ)కు అర్హత సాధించారు. వారిలో విద్వాన్ రెడ్డి ఒకడిగా నిలవడం విశేషం. కాగా, ఈ రీజినల్ గణిత ఒలింపియాడ్ (ఆర్ ఎం ఓ) జాతీయ స్థాయి పరీక్షను నవంబర్ 15న నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ చాటిన మాస్టర్ పి. విద్వాన్ రెడ్డిని గైడ్ టీచర్లు సంపత్, ప్రదీప్, అకడమిక్ కోఆర్డినేటర్ నాగరాజుల నిరంతర కృషిని, మార్గదర్శకత్వాన్ని పారామిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రష్మిత, రాకేశ్, వి. యు. మ్ ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు .

సబ్ జైలులో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త



:ఆర్థిక స్థోమత లేక జైలులో శిక్ష అనుభవిస్తున్న నిరుపేద ఖైదీలకు న్యాయ సేవాధికార సంస్థ తరఫున ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయని హుజురాబాద్ న్యాయమూర్తి పి.బి. కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక సబ్ జైలులో ఖైదీల కోసం ప్రత్యేకంగా ఖిన్యాయ విజ్ఞాన అవగాహన సదస్సుఖిను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కిరణ్ కుమార్ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఉచితంగా న్యాయ సహాయం పొందడం చట్టప్రకారం ప్రతి ఒక్కరి రాజ్యాంగ హక్కు అని గుర్తు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాది సేవలను ఎలా పొందాలి, బెయిల్ మంజూరు ప్రక్రియ, అలాగే లోక్ అదాలత్ ద్వారా కేసులను సత్వరమే ఎలా పరిష్కరించుకోవచ్చు తదితర చట్టపరమైన అంశాలపై ఆయన ఖైదీలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం పలువురు ఖైదీలు అడిగిన న్యాయపరమైన సందేహాలకు న్యాయమూర్తి బదులిచ్చి, వారిలో ఉన్న అపోహలను తొలగించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ జైలు పర్యవేక్షక అధికారి పి. శ్రీనివాస్ , అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ పి. సురేష్ తో పాటు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

మండల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ ముఖ్య నాయకులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. టిఫిన్ బైటక్ బూత్ కమిటీ నిర్మాణం యువకుల సమ్మేళనం మన్ కి బాత్ తదితర కార్యక్రమాలపై బిజెపి నాయకులతో చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్ నిర్వహిస్తే రూ. లక్ష జరిమానా

మర్రిగడ్డ గ్రామపంచాయతీ తీర్మానం

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి : ప్రభాతవార్త మండలం లోని మర్రిగడ్డ లో బెల్ట్ షాప్ మద్యం విక్రయాలు చేయరాదని శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ దూది మనీషా శ్రీనివాసరెడ్డి పాలక వర్గ సభ్యులతో తీర్మానం చేశారు. ఎవరైనా బెల్ట్ షాప్ నిర్వహించి మద్యం అమ్మకాలు జరిపితే రూ. లక్ష జరిమానా విధించి పోలీస్,సంబంధిత అధికారులకు పిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని తీర్మానం లో హెచ్చరించారు. గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధిస్తూ తీర్మానం చేయడం పట్ల పలువురు అభినందించారు..ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి ,వార్డుసభ్యులు పాల్గొన్నారు.



నేల సంరక్షణపై రైతులకు అవగాహన

ఇల్లందకుంట, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండలం మల్యాల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కేత్ బచావో అభియాన్ కార్యక్రమం శనివారం ఆత్మ, కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేవికే శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మాట్లాడుతూ మన వ్యవసాయం మరియు నేల సంరక్షణ విధానాలు, భూసారాన్ని పెంపొందించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువ నమోదు కావడం వల్ల దానికి సంబంధించి ఆరుతడి పంటల సాగు పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులు కషాయాల తయారీ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, మల్యాల గ్రామ పరిధి సర్పంచులు, మల్యాల సొసైటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ వీరస్వామిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

బూత్ స్థాయి నుంచే బీజేపీని బలోపేతం చేయాలి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



బూత్ కమిటీలే భారతీయ జనతా పార్టీకి వెన్నెముక అని, బూత్ స్థాయి నుంచే పార్టీని పటిష్టం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్‌లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లడంలో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతి బూత్‌లో ప్రధాని మోదీ ఖిమన్ కీ బాత్ఖి కార్యక్రమాలను, యువ సమ్మేళనాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని నాయకులు తీర్మానించారు. అలాగే జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం అన్ని శక్తి కేంద్రాల్లో ఖిటిఫిన్ బైఠక్ఖి కార్యక్రమాలు నిర్వహించి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సెంట్రల్ ఫిల్మ్ బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గంట సంపత్, తిప్పబత్తిని రాజు, ఉపాధ్యక్షులు యాళ్ల సంజీవ రెడ్డి, వోడ్నాల విజయ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, అంకతి వాసు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పదివేల ఆర్థిక సహాయం.

వీణవంక,ప్రభాతవార్త:



వీణవంక మండలం కిష్టం పేట గ్రామానికి చెందిన ఉడుత సునీల్ కొద్ది రోజుల క్రితం మరణించగా స్థానిక నాయకులతో సమాచార అందుకున్న ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి శనివారం మృతుని భార్యకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మృతి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ ఉండే చైర్మన్ మాఊరపు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, విండో డైరెక్టర్ కావ్యశ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.. సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల శిబిరాన్ని సీఐటీయూ జిల్లా బృందం శనివారం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ అండగా ఉంటుందని తెలిపారు. దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయకపోవడం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకపోవడం, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు కల్పించకపోవడం వల్లే సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమ్మెను ముగింపజేసి ప్రజారోగ్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఉద్యోగులు చేపట్టే ఎలాంటి పోరాటాలకైనా సీఐటీయూ మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, ఎండీ కాజా, నాయకులు ఎస్. వెంకటస్వామి, శ్రీనివాసరెడ్డి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనగర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మచ్చ నర్సింగరావు



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మచ్చ నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పిట్టల రమేష్, కార్యదర్శిగా కలవేన పోచమల్లు ఎన్నికయ్యారు.శుక్రవారం సంఘం కమిటీ ఎన్నికల ప్రక్రియ జరగగా, శనివారం ఉదయం సంఘం ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. శ్రీనివాస్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలను నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ సభ్యులుగా దాసరి రాజు, తుడి కిరణ్, యాదగిరి స్వామి, పెండం కుమార్, యాదగిరి కిష్టయ్య, పిట్టల సదయ్య డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, సంఘం సభ్యులు నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మచ్చ నర్సింగరావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నిబంధనలకు కట్టుబడి పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సంఘంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నూతన కమిటీ సభ్యులందరితో కలిసి సమిష్టిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పిట్టల రవికుమార్, నాయకులు చొప్పరి రాజయ్య, మచ్చ నాగరాజు, కనగర్తి గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్, ఉపసర్పంచులు పెండెం శ్రీకాంత్, మచ్చ సాయిరాణి, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో
నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రం లోని గొల్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ట్రాన్స్‌కో ఏడీ రవీందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. గొల్లపల్లి, తారకరామ కాలనీలలో నెలకొన్న లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారంగా నూతన ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ రెండు ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నూతన ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయించారు. గత కొద్ది రోజుల క్రితం తారకరామ కాలనీలో, తాజాగా గొల్లపల్లిలో ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ మోహన్ నాయక్, లైన్‌మెన్లు రాజయ్య, చంద్రశేఖర్, వార్డు సభ్యులు రాచర్ల అశోక్, రాజారాం, వంగ రాయమల్లు, వంగ సదానందం, రామినేని శంకరయ్య, రాజయ్య, గట్టయ్య, రామచంద్రం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఈజీఎస్ నిధుల ద్వారా మంచినీటి బావి నుంచి ఇందుర్తి రవి ఇంటి వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు అదేవిధంగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్, కొండ్ర లక్ష్మణ్, గోపతి ప్రవీణ్, చింతం స్వామి, సిరిగిరి రాజారాం, గ్రామ ప్రజలు చింతం నారాయణ, వెంకట స్వామి, ఎంబాడి రాజయ్య, సతీష్, ముద్దసాని రాజయ్య, సానం రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి



మల్యాల, ప్రభాతవార్త :ఎల్ నినో ప్రభ్నావ వల్ల ఏర్పడుతున్న కరువు పరిస్థితుల దృష్ట్యా మల్యాల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని బిజెపికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు, వ్యవసాయ రంగానికి ప్రధానంగా రైతులు బావులు, బోర్లపై ఆధారపడి పంటలు వేస్తున్నారని, అనేక చోట్ల ఇప్పటికే నీటి మట్టం తగ్గి సాగు విస్తీర్ణం పై ప్రభావం చూపుతోందన్నారు, మరోవైపు ప్రాజెక్టులు నిండక ఎస్సారెస్పీ, వరద కాలువ నీటి కి కటకట మొదలైనందున మండలంలో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని , కరువు పరిస్థితులు నెలకొంటున్నందున ప్రభుత్వం మల్యాల మండలాన్ని కరువు జాబితాలో చేర్చి కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు,

పెద్దపల్లి వార్త



పరిశుభ్రతే లక్ష్యంగా
పెద్దపల్లి ఎఫ్‌సీఐ డిపోలో శ్రమదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లిలోని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) డిపోలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపో పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఉద్యోగులు, కార్మికు లు గోదాములు, ధాన్యం నిల్వ ప్రాంతా లు, డ్రైనేజీలను శుభ్రం చేసి పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వినియోగానికి పనికిరాని పాత ఐటీ పరికరాలు, స్క్రాప్, పాత ఫైళ్లను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం వంటి అంశాలకు ప్రాధాన్యమిచ్చారు. కార్యక్రమం ముగింపులో సిబ్బంది స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసి, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు వీరేష్ పత్రి, వాసు నాయిల్, ఆనంద్ ఆర్., క్వాలిటీ కంట్రోల్ అధికారి బక్షి నాయక్, హమాలీలు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలో
హక్కుల పరిరక్షణకు మరింత కృషి చేస్తా

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లపెల్లి విజయసాగర్‌కు బాధ్యతలు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల హక్కులకు భంగం కలగకుం డా చూడటం, వినియోగ దారుల సమ స్యలకు పరి ష్కారం చూపడం లక్ష్యంగా పనిచేస్తానని కల్లపెల్లి విజయ సాగర్ పేర్కొన్నారు. వినియో గదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన నియమితులయ్యా రు. సంస్థ జాతీయ అధ్యక్షు డు ఆర్.కె. జైన్ అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేయగా, రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ సహారా బాను సూచనలతో ఈ నియామకం ఖరారైంది. బాధ్యతల్లో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుని సంబంధిత ప్రభుత్వ విభాగాల అధికారులకు తెలియజేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తానని విజయసాగర్ తెలిపారు. అధికారులు స్పందించని సందర్భాల్లో బాధితుల పక్షాన నిలబడి, వారితో సమన్వయం సాధించి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానన్నారు. వినియోగదారుల హక్కులు, మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఫిర్యాదులు ఎలా చేయాలనే అంశంపై బాధితులకు సరైన మార్గనిర్దేశం చేయడం కూడా తన కార్యాచరణలో భాగమని వివరించారు. హక్కుల ఉల్లంఘనకు గురైనవారికి చట్టబద్ధమైన సహాయం అందించేందుకు కృషి చేస్తానని, ప్రజా సమస్యలపై సంబంధిత శాఖలకు వినతిపత్రాలు సమర్పించి పరిష్కారాన్ని అనుసరిస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన ఆర్.కె. జైన్, డాక్టర్ సహారా బానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేస్తానని విజయసాగర్ తెలిపారు.

కాళేశ్వరం నీటిని వినియోగించి రైతుల పంటలను కాపాడాలి

కరువు హెచ్చరికలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

సారంగాపూర్ ప్రభాత వార్త: రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని శాస్త్రవేత్తలు ముందస్తుగా హెచ్చరించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. విపత్తుల సమయంలో ప్రజలకు ధైర్యం ఇచ్చే నాయకుడు కేసీఆర్ అయితే, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఆమె వ్యాఖ్యానించారు.

సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ నేతలు గతంలోనే సూచించారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

కాళేశ్వరం నీటిని ఎందుకు వినియోగించడం లేదు?

కాళేశ్వరం ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ అవసరాలకు వినియోగించకుండా రైతులను పంటలు వేయవద్దని చెప్పడం ఎంతవరకు సమంజసమని దావ వసంత సురేష్ ప్రశ్నించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుంటూనే సాగునీటిని సమర్థంగా నిర్వహించి రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశంలోని ఇతర ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలనే లక్ష్యంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని పేర్కొన్నారు. రైతులకు కాళేశ్వరం నీటిని అందిస్తే కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని వినియోగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆమె ఆరోపించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు పరీక్షలు నిర్వహించి నీటిని ఎత్తిపోసుకోవచ్చని ధ్రువీకరించినట్లు ఆమె తెలిపారు.

విద్యుత్ అంతరాయాలతో రైతులకు నష్టం :

వ్యవసాయ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దావ వసంత సురేష్ ఆవేదన



వ్యక్తం చేశారు. ఒకే రోజు పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆరు వ్యవసాయ మోటార్లు కాలిపోయినట్లు మ్యాడారం తండా సర్పంచ్ భారతి చిరంజీవి తెలిపారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. రైతులను రాజకీయ విమర్శలకు పరిమితం చేయకుండా వారి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా సాగునీటి నిర్వహణ, విద్యుత్ సరఫరా, అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి నష్టం జరిగినా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తేలు రాజు రామ్ చందర్ రెడ్డి, మ్యాడారం తండా సర్పంచ్ భారతి చిరంజీవి, వోడ్నాల జగన్, బందేల రవి, శ్రీను నాయక్, సాతర్ల రమేష్, నరేష్, పూరేళ్ల రాజు, బేర మహేశ్, ప్రభాకర్ రెడ్డి, సుంకం రమేష్, బాస మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నిర్ణీత గడువులోగా జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జగిత్యాలలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా పూర్తి చేయాల్సిన పనుల వివరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే వైద్య కళాశాల భవనంతో పాటు హాస్టల్ బ్లాక్, కిచెన్, తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి, వాటి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. హాస్టల్ బ్లాక్, కిచెన్, తరగతి గదులతో పాటు కళాశాలకు సంబంధించిన అన్ని నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కావడం ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. వైద్య కళాశాల అందుబాటులోకి వస్తే జిల్లాలోని విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించేందుకు మెరుగైన అవకాశాలు లభించడంతో పాటు, ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. భవన నిర్మాణ పనులతో పాటు విద్యార్థులకు అవసరమైన హాస్టల్, కిచెన్, తరగతి గదులు తదితర మౌలిక వసతులను నాణ్యతతో ఏర్పాటు చేయాలని తెలిపారు.నిర్మాణ పనుల విషయంలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాల త్వరితగతిన అందుబాటులోకి వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులు, వైద్య కళాశాల నిర్మాణ పనులకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

తాళం మరుగుదొడ్డికి.. దుర్వాసన ప్రజలకు..

చెత్తకుప్పలతో దోమల బెడద.. ప్రజారోగ్యానికి ముప్పు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద ఉన్న ప్రజా మరుగుదొడ్డికి తాళాలు వేసి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక బి జె పి నాయకురాలు కడార్ల లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్డిని వినియోగించుకోలేక కొందరు పక్కనే మూత్ర విసర్జన చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు.మరుగుదొడ్డి పక్కనే తన ఇల్లు ఉందని, పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమల బెడద పెరుగుతోందని లావణ్య పేర్కొన్నారు. చిన్నపిల్లలు తిరిగే ప్రాంతంలో ఇలాంటి అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన మున్సిపల్ అధికారులు మరుగుదొడ్డి నిర్వహణ, పారిశుద్ధంపై దృష్టి సారించడం లేదని



స్థానిక నాయకులు విమర్శించారు. ప్రజాధనంతో నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా ఉండటం, పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మరుగుదొడ్డిని వినియోగంలోకి తీసుకురావడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కత్తెర పురుగు కాటు..!

.. రైతులకు కన్నీటి పాట! ..

చింతలపల్లి శివారులో వరి పంటకు భారీ నష్టం ..

సుమారు 75 శాతం వరకు పంట నష్టం ..

పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని వ్యవసాయ అధికారికి వినతి

కొడిమ్యాల, ప్రభాతవార్త: ఆరుగాలం కష్టపడి సాగు చేసిన రైతన్నకు చేతికందే సమయంలో కత్తెర పురుగు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామానికి చెందిన రైతుల పంట పొలాల్లో, చింతలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో కత్తెర పురుగు ఉధృతి పెరిగి వరి పంటను తీవ్రంగా దెబ్బతీస్తోంది. వరి కంకులను కొరికి కత్తిరించడంతో అవి నేలరాలిపోతున్నాయి. దీంతో నెలల తరబడి శ్రమించి పండించిన పంట కళ్ల ముందే నాశనమవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పొలాల్లో విస్తరించిన పురుగు.. దిగుబడిపై తీవ్ర ప్రభావంకొన్ని రోజులుగా పంట పొలాల్లో పురుగు వ్యాప్తి చెందుతున్నప్పటికీ, నివారణ చర్యలు సకాలంలో చేపట్టకపోవడంతో నష్టం పెరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, పంటను కోయాలని సూచించినట్లు తెలిపారు. అయితే పురుగు అప్పటికే పొలాల్లో విస్తరించి వరి కంకులను కొరికి నేలపాలు చేయడంతో పంటను కాపాడుకోవడం కష్టంగా మారిందని వాపోతున్నారు. రైతు సింగిరెడ్డి కిషన్ రెడ్డికి చెందిన సుమారు మూడున్నర ఎకరాల వరి పంటలో దాదాపు 75 శాతం మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. మరో రైతు జగడి హోమయ్య పంటలో సుమారు 60 శాతం పంట దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇతర రైతుల పొలాల్లోనూ ఇదే



తరహా పురుగు కనిపిస్తుండటంతో నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెట్టుబడులు నేలపాలు.. పరిహారమే దిక్కు!విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో ఇప్పటికే భారాన్ని మోస్తున్న రైతులకు కత్తెర పురుగు దాడి మరింత ఆర్థిక ఇబ్బందులను తెచ్చిపెట్టింది. పంట చేతికొచ్చే సమయంలో ఈ పరిస్థితి ఏర్పడటంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట నష్టంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించాలి.. రైతులను ఆదుకోవాలికత్తెర పురుగు దాడితో నష్టపోయిన ప్రతి రైతు పొలాన్ని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పంట నష్టాన్ని నమోదు చేసి పురుగు నివారణకు తక్షణ సాంకేతిక సలహాలు అందించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు నష్టపరిహారం మంజూరు చేయాలని రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించిన డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి ఈ మేరకు బాధిత రైతులతో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతికి వినతిపత్రం అందజేశారు. పంట నష్టాన్ని పరిశీలించి తక్షణ సహాయం అందించాలని కోరారు. రైతుల కష్టాన్ని గుర్తించి అధికారులు వెంటనే స్పందించాలని, మరింత నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను కేటాయించాలి

ఐజేయూ జర్నలిస్ట్ యూనియన్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

చందుర్తి / ప్రభాతవార్త

అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల పట్టాలను వెంటనే కేటాయించాలని ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) చందుర్తి మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2021 వ సంవత్సరంలో అప్పటి రెవిన్యూ అధికారులు మండలంలోని మూడపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 14/1 లో 27 గుంటల భూమి స్థల పరిశీలన చేసి మొఖా అందజేశారని పేర్కొన్నారు...ఐదు సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని ఇటీవల కొంత మంది వ్యక్తులు అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల ఆందోళనను తెలుసుకున్న తాహసిల్దార్ భూపతి మూడపల్లి



గ్రామంలో ఉన్న భూమి జర్నలిస్టుల ఆధీనంలో ఉన్న మాట వాస్తవమేనని జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జోగినిపల్లి చందు. గాలిపెల్లి సుధీర్. గోలి నరేష్. గడ్డం తిరుపతిరెడ్డి. రాచర్ల రాజు. లాండే ప్రసాద్. పొంచెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలి

ప్రతిభ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని దీప వికాస్

అర్బన్ మండలం చంద్రగిరిలో ఉచిత కుట్టుశిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

మహిళలు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని డాక్టర్ చెన్నమనేని దీప వికాస్ పిలుపునిచ్చారు. వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్షి ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమంలో 60 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని దీప, డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమకు అందుబాటులో ఉన్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందుతూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏసీ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, బ్యాంకింగ్ కోర్సులతో పాటు మహిళలకు టైలరింగ్, ఫ్రంట్ ఆఫీస్, హోమ్ హెల్త్ ఎయిడ్, ఇయర్‌బడ్ తయారీ వంటి కోర్సుల్లో శిక్షణ



అందిస్తున్నట్లు వివరించారు. యువతీ యువకులు, మహిళల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ మాట్లాడుతూ..మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకొని ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలి. కుట్టుశిక్షణ వంటి కార్యక్రమాలు మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయి. గ్రామంలోని మహిళల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చిన జీఎంఆర్ వరలక్షి ్మ ఫౌండేషన్, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఈర్నాల రాజు, వార్డు సభ్యులు, గ్రామ సంఘం అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రతిమ ఫౌండేషన్ మరియు జీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగితే ఖబడ్దార్

గుడి రత్నాకర్ రెడ్డిపై దాడిని ఖండించిన చల్మెడ లక్షి ్మ నరసింహారావు

బాధితుడిని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుడి రత్నాకర్ రెడ్డిపై జరిగిన దాడిని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్షి ్మ నరసింహారావు తీవ్రంగా ఖండించారు. దాడిలో గాయపడిన రత్నాకర్ రెడ్డిని ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని, భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. వట్టెంల ఘటనపై స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలకు



ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని చల్మెడ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడాలని, గుడి రత్నాకర్ రెడ్డి కుటుంబానికి పార్టీ పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.ఈ పరామర్శలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు యేన తిరుపతి, గడ్డం హనుమాండ్లు, నాగుల వేణు, తంపుల సుమన్, పండుగ తిరుపతి, చెరుకు రవీందర్ రెడ్డి, పెండ్యాల శంకర్, వట్టెంల గ్రామ నాయకులు యామ తిరుపతి, మంద శ్రీనివాస్, సుదర్శన్, కనక రెడ్డి, కాసారపు రాజు, మంద వేణు, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిని ఎల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనే లక్ష్యంగా నిరంతరం ముందుకు వెళుతుంది అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి



వేగంగా జరుగుతుంది అని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని తప్పుపట్టారు .చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

చట్టాలు, నేరాలపైన అవగాహన పెంచుకోవాలి

ఎస్ఐ మోతిరాం

రుద్రంగి ప్రభాత వార్త



చట్టాలు, నేరాలపైన విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ మోతిరాం అన్నారు. పోలీస్ అమరవీరులు సంస్మరవారోత్సవాలను పురస్కరించుకొని శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విద్యార్థులతో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకుపోలీసుల విధులు, ఆయుధాల పనితీరు, ఎఫ్ఎస్ఐఆర్ రికార్డులు, రిసెప్షన్ వ్యవస్థ, నేర విచారణ, సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శన ద్వారా పోలీసుల రోజువారి విధులు, భద్రత చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై అవగాహపెంపొందుతుందన్నారు. డయల్ 100, షీ టీం, సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత నియమాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి సరిపడా కరెంటును విడుదల చేయాలి

బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



వ్యవసాయానికి సరిపడే విధంగా నిరంతరం కరెంటు ను ప్రభుత్వం విడుదల చేయాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సరిపడా పొలాలకు కరెంట్ లేక వరి పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో జరుగుతున్న బీటీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ ఈఈ సంపత్ కుమార్తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడొద్దని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు

బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

సారం పల్లి రాజు బీజేపీ నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో బీజేపీ నాయకులు సారం పల్లి రాజు మాట్లాడుతూ బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. గ్రామ పంచాయతీ ల కు అధిక నిధులు కేంద్రం విడుదల చేస్తుంది అని గ్రామాల అభివృద్ధి బీజేపీ ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో మూడు గంటల అదనపు విద్యుత్తు సరఫరా

రెండో పంటగా ఆరుతడి పంటను వేయండి

మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న

మంథని రూరల్ ప్రభాతవార్త :



రైతులకు కష్టకాలంలో ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం చేసే విధంగా ముందుకు సాగుతుందని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు ప్రభావము మూలంగా ఎండలు మండిపోతున్నాయని దీని ప్రభావం రైతుల పైన తీవ్రంగా పడడంతో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి రైతుల పరిస్థితిని తీసుకోని వెంటనే మంథని ప్రాంతా రైతుల కోసం అదనంగా మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాను సంబంధిత అధికారులతో మాట్లాడి పెంచారని అన్నారు. దీనితో రైతులకు 12 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుందని పంటలకు సరిపడా సాగునీరు వస్తుందన్నారు. అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శ్రీరామ్ సాగర్ కాలువల ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మంత్రి చూపెట్టిన చోరవతో రైతుల్లో సంతోషం వెల్లి విరిసిందన్నారు. ఎల్ ని నో ప్రభావము మూలంగా రైతులు రెండో పంటగా ఆరుతడి పంటలు వేసుకోవాలని వరి పంట వేసుకుంటే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వాతావరణ పరిస్థితులు ఇదేవిధంగా ఉంటే రెండో పంటకు సాగునీరు ఇవ్వడం కష్టతరం అవుతుందని తెలిపారు. ఆయన వెంట ఏడిఏ, వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీ ఏమైంది

బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలి

కాంగ్రెస్ ప్రభుత్వానికి బేతి కనుకయ్య డిమాండ్

రామగిరి ప్రభాతవార్త



ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి మారుస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బేగంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బేతి కనుకయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 50 లక్షలకు పైగా జనాభా కలిగిన ముదిరాజ్ సామాజికవర్గానికి ఇచ్చిన హామీని నెరవేర్చి, తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో బేతి కనుకయ్య మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించకూడదని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమలుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.50 లక్షలకు పైగా జనాభా ఉన్న ముదిరాజ్ సామాజికవర్గానికి సామాజిక న్యాయం కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల హామీని కార్యరూపంలో పెట్టి, ముదిరాజ్‌ల అభ్యున్నతికి అవసరమైన చర్యలు చేపట్టాలని బెతి కనుకయ్య ప్రభుత్వాన్ని కోరారు.

వివేకానంద సందేశ స్ఫూర్తితో యువతలో శాంతి భావన పెంపొందించాలి

దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త:



యువతలో మానవతా విలువలు, సామాజిక బాధ్యత, ప్రపంచ పౌరసత్వ భావన పెంపొందించేందుకు ఐక్యరాజ్యసమితి దినోత్సవ కార్యక్రమాలు దోహదపడతాయని నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర కోఆర్డినేటర్ యాదవరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ముత్తారం మండలం దరియాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గాంధీ స్మారక నిధి, తెలంగాణ, నేషనల్ యూత్ ప్రాజెక్ట్, నిఫా ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి (యూ ఎన్ ఓ) దినోత్సవాన్ని నిర్వహించారు. శాంతి, సమాజం, స్వామి వివేకానంద చికాగో సందేశ స్ఫూర్తి, సత్ప్రవర్తన అంశాలపై జరిగిన ఈ కార్యక్రమానికి నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర కోఆర్డినేటర్ యాదవరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సహకారం, స్నేహపూర్వక సంబంధాలు, సమానత్వం, సహనం, మానవ హక్కుల పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి చేస్తున్న కృషిని వివరించారు. విద్యార్థులు సేవాభావం, సౌభ్రాతృత్వం, శాంతి, మానవతను జీవితంలో భాగం చేసుకొని బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి ఏర్పాటుకు గల లక్ష్యాలు, అంతర్జాతీయ సమస్యల పరిష్కారంలో దాని ప్రాధాన్యం, సమాజంలో యువత పాత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయితీ సెక్రటరీ మృతికి నివాళులు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు జైపాల్ పార్థివ దేహానికి శనివారం పలువురు నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు మంథని మండలం సూరయ్యపల్లె పంచాయితీ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్నారు. ముత్తారం మండలం ఓడేడు వాగు వద్ద ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందారు. మృతుడి స్వగ్రామమైన రత్నాపూర్ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రామగిరి ఎఎస్ఐ ఈదునూరి స్వామి, రత్నాపూర్ సెక్రటరీ గంగుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ పనితీరుపై విద్యార్థులు అవగాహన

పెంచుకోవాలి మానకొండూర్ సిఐ. శ్రీలత

మానకొండూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

మానకొండూర్, ప్రభాతవార్త:



పోలీస్ శాఖ పనితీరుపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని మానకొండూరు సిఐ. శ్రీలత తెలిపారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల సంస్కరణ దినోత్సవం సందర్భంగా శనివారం మానకొండూరు పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ. శ్రీలత మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పనితీరుపై, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు దర్యాప్తు ప్రక్రియ బాధితులకు న్యాయం అందించేందుకు చేపట్టే చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు శాఖ పనితీరు శాంతిభద్రత పరిరక్షణలో పోలీసుల పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు, విద్యార్థినిల రక్షణ కోసం పనిచేస్తున్న షీ టీంలు భరోస కేంద్రాల సేవలు వాటి విధులపై అవగాహన కల్పించారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాన్ని గురైతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేపట్టాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని వార్త

జేఎన్టీయూలో ప్రశాంతంగా టిజిపిఎస్సి పరీక్ష



రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ సైంటిస్టు అనలిస్టు రిక్రూట్ మెంట్ పరీక్ష పోలీసు భారీ బందోబస్తు నడుమ మంథని జేఎన్టీయూ కాలేజీలో శనివారం ప్రశాంతంగా ముగిసింది. రెండు సెషన్స్ లలో నిర్వహించిన పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను 62 మంది హజరైనారని, 38 మంది గైర్హాజరైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ తెలిపారు. ఇద్దరు అభ్యర్థులు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పరీక్ష వ్రాసేందుకు పోలీసులు అనుమతించలేదు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి పరిశీలించారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సీఐ బుద్దె స్వామి, రామగిరి ఎస్ఐ టి శ్రీనివాస్, మహిళా ఎస్ఐ ప్రవంతి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ సైతం పరీక్షా కేంద్రాన్ని సందర్శించింది.

మోడల్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) సాధించేందుకు విద్యార్థులకు షార్ట్ టర్మ్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, దరియాపూర్ సర్పంచ్ రాపల్లి రాజయ్య మాట్లాడుతూ పరీక్షల సన్నద్ధత కోసం ప్రత్యేకంగా రూపొందించిన షార్ట్ టర్మ్ ప్రిపరేషన్ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తక్కువ సమయంలో పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దరియాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలను సర్పంచ్ రాపల్లి రాజయ్య, కళాశాల ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ కేసరిని అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలపై మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించి భూసారాన్ని రక్షించాలి

మండల వ్యవసాయ అధికారి బోట్ల కరుణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియా, పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం ద్వారా వ్యవసాయ భూములను పరిరక్షి ంచడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బోట్ల కరుణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇస్రాజుపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో బోట్ల కరుణ మాట్లాడుతూ.. రైతులు పంటల సాగులో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ భూసారాన్ని పరిరక్షి ంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరానికి అనుగుణంగా సమతుల్యంగా వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సీజన్‌లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల మొక్కజొన్న, పెసర, మినుము, వేరుశనగ,



నువ్వులు, కూరగాయల పంటలను సాగు చేసే అంశాన్ని పరిశీలించాలని వివరించారు. వ్యవసాయ భూముల సారాన్ని కాపాడుకోవడం, సాగు ఖర్చులను తగ్గించుకోవడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రైతులు స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఏఈఓ మహేష్, సీఆర్పీ స్రవంతి, ఇస్రాజుపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఓసి I పూర్తిస్థాయి ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదు

జాతీయ సంఘాల పట్టింపు లేనితనం ఉద్యోగుల పాలిట తీవ్ర నష్టం

ఓవర్ బార్డెన్ 60 శాతం పనులను సింగరేణి ఉద్యోగులకు కేటాయించాలి

స్థానిక యువకులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ ఉపాధ్యక్షులు నాగెల్లి

రామగిరి ప్రభాతవార్త

ఓ సి పి వన్ ఓవర్ బార్డెన్ పనులను పూర్తిస్థాయి ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదని టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య అన్నారు. శనివారం సంఘం కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ3!!ఎపిఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్1కు చాలా సుదీర్ఘమైన చరిత్ర ఉన్నదనీ 1975లో మొదటి ఓపెన్ కాస్టుగా భూమి పూజ గావించి 80వ దశకంలో బొగ్గును వెలికితీయడం ప్రారంభించి నాటి నుండి నేటి వరకు ఉత్పత్తిలో సింగరేణిలో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తూ కంపెనీకి అనేక లాభాలు గడిస్తూ అక్షయపాత్రగా ఉన్న ఓపెన్ కాస్ట్ నేడు అరకొర కార్మికులతో సతమతమవుతున్నదనీ అన్నారు. సుమారు 50 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా బొగ్గును కార్మికులే ఉత్పత్తి చేస్తూ రాష్ట్రానికి కరెంటు ఉత్పత్తి కి బొగ్గును అందించి పరోక్షంగా కరెంటు ఉత్పత్తికి తన వంతు కృషిని అందించి డ్రాగ్ లైన్ లాంటి పెద్ద యంత్రాలను ప్రధమంగా ఓ సి వన్ లోనే ప్రవేశపెట్టి ఉత్పత్తిని ఎన్నో రెట్లు వేగవంతం చేసి కంపెనీకి అనేక కోట్ల లాభాలు ఆర్జించి పెట్టిన ఓసిపి వన్ నేడు ప్రైవేటు కాంట్రాక్టర్ల చేతిలో బంది అయిందన్నారు. సంస్థ మనుగడని ధ్యేయంగా పెట్టుకొని ఇక్కడ పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో క్రమశిక్షణకు మారుపేరుగా ఉత్పాదకత సాధిస్తూ సింగరేణికే తలమానికంగా నిలుస్తూ వచ్చారని, ఈ సింగరేణి తల్లి మమ్ములను ఆదరించి అన్నం పెట్టిందనే విజ్ఞతతో క్రమశిక్షణకు మారుపేరుగా అంకిత భావంతో పనిచేస్తూ సంస్థను ముందుకు తీసుకు వెళ్తూ ప్రైవేటు కంపెనీల కంటే మెరుగ్గా పనిచేస్తూ తామెంటో అనేకమార్లు నిరూపించుకున్నారనీ గతంలో ప్రైవేటు ఓబి కాంట్రాక్టర్ తన చేగానితనం వల్ల కంపెనీ అప్పగించిన పనిని



సక్రమంగా నిర్వర్తించక పారిపోతే అదే పనిని, ఇక్కడి కార్మికులు పూర్తి చేసి కంపెనీ గర్వపడేలా తమ యొక్క సేవలను అందించారనీ రెండుసార్లు ఉత్పత్తిలో ఉత్పాదకతలో ఎన్విరాన్మెంటులో అతి తక్కువ ప్రమాదాలను నమోదు చేస్తూ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన ఒకే ఒక్క గని ఓసిపి వన్ అని అన్నారు. ఇంత మంచి రికార్డు ఉన్న ఈ గనిని అధికారుల సరైన ప్లానింగ్ లేకుండా, పర్యావరణ సరైన సమయంలో అనుమతులు తీసుకురావడంలో విఫలం చెంది నేటి పరిస్థితికి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని అన్నారు ఓబి కాంట్రాక్టు దక్కించుకున్న సుశి ఇన్ఫ్రా కంపెనీ భూనిర్విసిత మరియు స్థానికులకే 80!! ఉద్యోగావకాశాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఓబీ పనులను జరగనిబ్వోమని ఓబి కాంట్రాక్టర్ ను హెచ్చరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం చేస్తున్న ప్రైవేటీకరణకు జాతీయ సంఘాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోందనీ ఇంత ప్రైవేటీకరణ జరుగుతున్నప్పటికీ జాతీయ సంఘాల స్పందన లేకపోవడం హాస్యాస్పదమని ఈ సంఘాలు యాజమాన్యానికి తొత్తులుగా మారాయని కార్మికులు భావిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సంయుక్త కార్యదర్శి దేవ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సైండ్ల సత్యనారాయణ సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు బ్రాంచ్ సెక్రటరీలు అల్లం తిరుపతి గండి శ్రీనివాస్ ఒసిపి టు అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నేడు.. మానకొండూర్ ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త

మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఆదివారం మార్కెట్ యార్డ్ లో నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీపార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ రేవెల్లి రాజ లింగయ్య, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టనున్నారని ద్యావ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ



ఎస్సీ సెల్ చైర్మన్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా రానున్నారని తెలిపారు. నూతన ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమంలో మండల ప్యాక్స్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

రసాభాసగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

చందుర్తి, అక్టోబర్ 24: ప్రభాతవార్త

చందుర్తి మండల సర్వసభ్య సమావేశం శనివారం రసాభాసగా సాగింది. మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు.. సమస్యలను చెప్పుకోవడం తప్ప అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. దేవుని తండా సర్పంచ్ మోహన్ మాట్లాడుతూ దేవుని తండాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్ట్, అదనపు తరగతి గదుల నిర్మాణం, మిషన్ భగీరథ నీటి సరఫరా అందజేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అలాగే లింగంపేట సర్పంచ్ నరేష్ గత సీజన్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు జరిగిన తప్పిదాలు, ట్రాన్స్ పోర్ట్. స్థల సేకరణ పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేసి రైతులకు ట్రాన్స్పర్ చార్జీల ఇబ్బందులు లేకుండా



చూడాలని అధికారులను నిలదీశారు. తిమ్మాపూర్ సర్పంచ్ శంకర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను నిలదీశారు. బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకాన్ని అందేలా చూడాలని అధికారులకు విన్నవించారు. కాగా సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరవడంతో పలు సమస్యలు విన్నవించలేమని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ మల్లేశం, ఎమ్మార్వో భూపతి, ఎంపీడీవో రాధా, ప్యాక్స్ చైర్మన్లు గసికంటి ప్రభాకర్, ఏగోలపు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.


ధర్మపురి
వార్త

నృసింహలయాన్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



ధర్మపురి, ప్రభాతవార్త:

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ దంపతులు శనివారం కుటుంబ సమేతంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు .దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి నిత్య అభిషేకం, నారసింహ హోమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందించగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు .ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి, స్థానిక మేజిస్ట్రేట్ యోగి జానకి, తహశీల్దార్ శ్రీనివాస్ ,బుగ్గారం ,వెల్గటూర్ ఎస్సై లు శ్రీకాంత్,ఉదయ్ కుమార్ ,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

ధర్మపురి బస్టాండ్ ఆధునికీకరణ పనులకు నేడు శంకుస్థాపన

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణ బస్టాండ్ ఆధునికీకరణ, అభివృద్ధి పనులకు నేడు ఉదయం 9 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు. బస్టాండ్ అభివృద్ధికి రూ.2.5 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా, తొలివిడతగా రూ.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆధునికీకరణ, అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:కరీంనగర్, అక్టోబర్ 24: నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తిమ్మాపూర్‌లోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఆీతీ। ఖిళీనిగి।) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ జి. రవి ప్రసాద్ తెలిపారు. అక్టోబర్ 28 నుంచి నవంబర్ 9వ తేదీ వరకు 13 రోజుల పాటు దిదిగిజు [illegible] !! [illegible] కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు కరీంనగర్ జిల్లాకు చెందిన గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన అవగాహన కల్పించనున్నారు. అర్హతలు: అభ్యర్థుల వయస్సు 18 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:1. ఎస్ఎస్సీ మెమో జిరాక్స్ 2. తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ 3. ఆధార్ కార్డు జిరాక్స్ 4. బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ 5. నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలుశిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ పొందాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు ఈ క్రింది నంబర్స్ లో సంప్రదించాలని 7981151653, 9502593347 కోరారు..

స్వర్ణకార శంఖారావం కు తరలి వెళ్లిన నాయకులు

.మానకొండూర్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు స్వర్ణకార శంకరావం భారీ బహిరంగ సభకు శనివారం జిల్లా స్వర్ణకార కార్యవర్గ సభ్యుడు వరహాల చారి ఆధ్వర్యంలో మానకొండూరు నుండి హైదరాబాద్ కు ప్రైవేట్ వాహనంలో తరలి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల రాజు, పూసాల సాయి కుమార్, రంగు వెంకటేష్, ఉప్పుల అంజన్న, మడుపు నరేష్ పాల్గొన్నారు.

సైనిక ఉద్యోగార్థులకు వైద్య శిబిరం..

సీతమ్మలోద్దిలో ట్రెక్కింగ్‌కు ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అక్టోబర్ 31న ఉచిత వైద్య పరీక్షలు..

నవంబర్ 1న చారిత్రక ప్రాంతాల సందర్శన

పెద్దపల్లి, ప్రభాతవార్త:పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉపయుక్తమైన కార్యక్రమాలను విస్తరించి, స్థానిక చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. యువత ఆరోగ్య పరిరక్షణ, సైన్యం, పారామిలిటరీ ఉద్యోగాలకు అవసరమైన సన్నద్ధత, జిల్లాలోని చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అగ్నివీర్, ఎసఎస్‌సీ జీడీ అభ్యర్థుల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరం,ఁమన జిల్లా మన ఖిల్లా"లో భాగంగా నిర్వహించనున్న సీతమ్మలోద్ది ట్రెక్కింగ్ పోస్టర్లను ఆవిష్కరించారు. అగ్నివీర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో నవంబర్ 12 నుంచి జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి వెళ్లే అభ్యర్థులతో పాటు ఎసఎస్‌సీ జీడీ అభ్యర్థుల కోసం యువశక్తి పెద్దపల్లి ఆధ్వర్యంలో అక్టోబర్ 31న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. రన్నింగ్, ఇతర శారీరక పరీక్షలు పూర్తి చేసిన తర్వాత వైద్య పరీక్షల్లో స్వల్ప ఆరోగ్య సమస్యల వల్ల అనర్హత ఎదురుకాకుండా ముందస్తుగా సమస్యలను గుర్తించడం, అవసరమైన వైద్య సలహాలు, చికిత్స పొందడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశం. సైన్యం, పారామిలిటరీ దళాల్లో ఉద్యోగాలు పొందేందుకు కృషి చేస్తున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జరిగే శిబిరానికి హాజరయ్యే వారు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇతర వివరాల కోసం 7780543055, 9182691655 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని ప్రకృతి, చారిత్రక ప్రదేశాలను



ప్రజలకు చేరువ చేయడానికి నవంబర్ 1న సీతమ్మలోద్ది వద్ద ట్రెక్కింగ్ చేపట్టనున్నారు. ఁమన జిల్లా మన ఖిల్లా" కార్యక్రమం ద్వారా ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణపై యువతలో ఆసక్తి పెంచడంతో పాటు జిల్లా వారసత్వాన్ని ప్రత్యక్షంగా పరిచయం చేయనున్నారు. ఈ ట్రెక్కింగ్‌లో పాల్గొనేందుకు ఇప్పటికే 250 మంది రన్నర్స్, వాకర్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సీతమ్మలోద్ది ప్రాంతంలో 1,000 నుంచి 1,200 సంవత్సరాల క్రితం నాటి ప్రాచీన చిత్రాలు కలిగిన గుహలు, ఆదిమానవుల జీవన ఆనవాళ్లు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. పిడుగుతొర్ర, భీమన్న దేవాలయం తదితర చారిత్రక, ప్రకృతి ప్రాంతాలను సందర్శించి వాటి ప్రత్యేకతలను తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదించడంతో పాటు జిల్లా చరిత్ర, వారసత్వ సంపదను తెలుసుకోవాలని, చారిత్రక ప్రదేశాల పరిరక్షణలో యువత, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపైనా అవగాహన కల్పించనున్నారు.ఁయెస్ ఫర్ లైఫ్ సే నో టు డ్రగ్స" నినాదంతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని యువతకు పిలుపునివ్వనున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యువత ముందుండాలని నిర్వాహకులు సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, మాజీ సైనికుడు, అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి, ఫొటోగ్రాఫర్లు రవీందర్ రెడ్డి, శీలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు ఉచిత చికిత్స.. : పీఎం రాహత్‌పై సమీక్ష

ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు

ఈడీఏఆర్ నమోదు, క్లెయిమ్‌ల ఆమోదంలో జాప్యం వద్దు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పటిష్ఠంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు కలెక్టర్లకు సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం2025 కింద ఈ పథకం అమలుపై రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐడీఓసీ నుంచి సమావేశంలో పాల్గొన్నారు. పథకం అమలు, ఆసుపత్రుల్లో చికిత్స అందించే విధానం, ప్రమాద వివరాల నమోదు, క్లెయిమ్‌ల పరిశీలన, నిధుల విడుదలకు సంబంధించిన అంశాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్యం అందించడం అత్యంత ముఖ్యమని సంజయ్ జాజ్జు పేర్కొన్నారు. చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా బాధితులను సమీప ప్రభుత్వ లేదా పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లి అత్యవసర సేవలు అందించాలని తెలిపారు. పీఎం రాహత్ పథకం కింద అర్హులైన వారికి ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల వరకు చికిత్స ఖర్చును కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం భరిస్తుందని వెల్లడించారు. తెలంగాణలో ఈ పథకం ద్వారా చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల సంఖ్య ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉన్నందున, అధికారులు చొరవ తీసుకుని అర్హులందరికీ ప్రయోజనం అందించాలని ఆదేశించారు. ఈ పథకం సమర్థవంతంగా అమలైతే ఏడాదికి సుమారు రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధులను ఆదా చేయవచ్చన్నారు. పీఎం రాహత్ కింద నిర్ణయించిన పరిమితి వరకు

ముందుగా చికిత్స అందించాలని, ఆ తర్వాత కూడా వైద్య అవసరాలుంటే నిబంధనల ప్రకారం ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స కొనసాగించి బాధితులను కాపాడాలని సూచించారు. జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ సంబంధిత పోర్టల్‌లో నమోదు కావాలని, పథకం కింద సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. [పోలీసు ధ్రువీకరణ లేదా ప్రమాద వివరాల నమోదులో జాప్యం వల్ల బాధితులకు వైద్యం అందడంలో ఇబ్బందులు కలగరాదన్నారు. ఆసుపత్రులు సమర్పించిన క్లెయిమ్‌లను పరిశీలించి ఆమోదించిన తర్వాత పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పీఎఫ్ఎంఎస్) ద్వారా నిధులు విడుదల చేయాలని, టీఎంఎస్ యూఎంపీ పేయర్ పోర్టల్‌లో పెండింగ్ క్లెయిమ్‌లను కలెక్టర్లు పరిశీలించి నిబంధనల మేరకు ఆమోదించాలని తెలిపారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాల్లో ప్రమాదాల వివరాలు, బాధితులకు అందుతున్న వైద్యం, పెండింగ్ కేసులు, క్లెయిమ్‌ల ఆమోదం, ఆసుపత్రులకు నిధుల చెల్లింపులను సమీక్షించాలని తెలిపారు. ఎన్ఐసీ జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారిని కమిటీలో క్రియాశీల సభ్యురాలిగా చేర్చి ఈడీఏఆర్, పీఎం రాహత్ పోర్టళ్లకు సాంకేతిక సహకారం పొందాలని చెప్పారు. ఆరోగ్య, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి చికిత్స పూర్తికాకముందే పథక ప్రక్రియల కారణంగా బాధితులను డిశ్చార్జి చేయకుండా చూడాలని స్పష్టం చేశారు. నెక్స్‌జెన్ ఎంపరివాహన్ యాప్ ద్వారా ప్రమాద సమాచారం ఇవ్వడం, క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే మిల్లర్ల ఆస్తుల జప్తు.. క్రిమినల్ కేసులు

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

15 మంది డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు 45 రోజుల గడువు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వానికి బకాయిపడిన మొత్తాలను రైస్ మిల్లర్లు 45 రోజుల్లోగా పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు స్పష్టం చేశారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శశిధర్ రాజుతో కలిసి 15 మంది డిఫాల్ట్ రైస్ మిల్లర్ల బకాయిలపై సమీక్ష నిర్వహించి, చెల్లింపుల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 17 మేరకు పెండింగ్ బకాయిల పరిష్కారానికి 45 రోజుల అవకాశం కల్పించినట్లు వివరించారు. ఈ వ్యవధిలో మిల్లర్లు బకాయిలను నగదు రూపంలో చెల్లించాలి లేదా బకాయి మొత్తానికి సమానమైన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలి అని ఆదేశించారు. నిర్దేశిత గడువు ముగిసినా బకాయిలు పూర్తిగా చెల్లించకపోతే రెవెన్యూ రికవరీ చట్టం కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్ల ప్రక్రియలో ఎలాంటి అలసత్వం



ప్రదర్శించకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే సీజన్‌లో డిఫాల్ట్ మిల్లర్లకు బియ్యం కేటాయింపులు పొందాలంటే పాత బకాయిలన్నీ ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను గడువులోగా పరిష్కరించాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ సమీక్షలో ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

మల్యాల, ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలంలోనిప్రముఖ పుణ్యక్షేత్ర మైకొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నరసింగరావు శనివారం కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన తర్వాత ఆలయంలో స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ,అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు న్యాయమూర్తి నర్సింగరావు కి శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం అందించారు.



అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

టీజీపీఎస్ పరీక్షల బందోబస్తును క్షేత్రస్థాయిలో తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: టీజీపీఎస్ పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరిలో ఏర్పాటు చేసిన టీజీపీఎస్ పరీక్షా కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తును పరిశీలించడంతో పాటు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

థాంగ్‌టా విజేతలకు కలెక్టర్ అభినందన

జాతీయ స్థాయికి సనా తబసూమ్, మనోజ్ కార్తి ఎంపిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి థాంగ్‌టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సనా తబసూమ్, మనోజ్ కార్తిని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి థాంగ్‌టా పోటీల్లో అండర్17 బాలుర విభాగంలో మనోజ్ కార్తి (48 కిలోలు) బంగారు పతకం సాధించాడు. సంప్రిత్ (52 కిలోలు), అద్వైత్ (56 కిలోలు), సాత్విక్ (75 కిలోలు) రజత పతకాలు గెలుచుకున్నారు. అండర్17 బాలికల విభాగంలో కృషిక (75 కిలోలు) రజతం, శ్రీ వర్షిణి (48 కిలోలు) కాంస్య పతకం సాధించారు. అండర్14 బాలికల విభాగంలో సనా తబసూమ్ (41 కిలోలు) బంగారు పతకం కైవసం చేసుకుంది. విద్యార్థుల విజయాల పై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి లోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

